సింపుల్
హిందీ స్పీకింగ్ కోర్స్

సరస్వతి ఎడ్యుకేషనల్ కమిటీ

సింపుల్

స్పోకెన్ హిందీ కోర్స్

साधारण

हिन्दी संभाषणाएँ

సరస్వతి ఎడ్యుకేషనల్ బోర్డ్

శ్రీదేవి పబ్లికేషన్
సత్యనారాయణపురం
విజయవాడ - 520 011

SIMPLE SPOKEN HINDI COURSE
by :
Saraswathi Educational Board

First Edition :
September, 1999

Cover Design
'MULTIMIX'
Vijayawada-2

Price : Rs. 50/-

Composed on DTP
by **'AKSHARAMALA'**
Vijayawada - 2

Printed at :
Swami Off-set Printers
Vijayawada-3

Publishers :
SRI DEVI PUBLICATION
Satyanarayanapuram
Vijayawada-11

విషయ సూచిక
विषय सूची

1.	హిందీ అక్షర సమూహము	10
2.	అచ్చులు	10
3.	హల్లులు	10
4.	హల్లుల సముదాయము	11
5.	గుణింతము	12
6.	తెలుగు, హిందీ వ్యాకరణముల స్వరూపము	15
7.	భాషా భాగములు	18
8.	నామవాచకము	18
9.	విభక్తులు	21
10.	లింగములు	23
11.	వచనము	24
12.	సర్వనామము	24
13.	ప్రథమ పురుష ఏకవచనము	25
14.	ప్రథమ పురుష బహువచనము	26
15.	నిశ్చయము తెలియని ఏకవచన సర్వనామములు	26
16.	సంబంధమును తెలుపు సర్వనామము	27
17.	ప్రశ్నల తెలుపు సర్వనామము	27
18.	నిజవాచక సర్వనామము	28
19.	సర్వనామముల రూపములు	30
20.	పురుష వాచకములు	30
21.	విశేషణములు	35
22.	క్రియలు	37
23.	కాలములు	41
24.	వర్తమాన కాలము	42
25.	భూతకాలము	43
26.	భవిష్యత్ కాలము	47
27.	క్రియా విశేషణములు	48
28.	సంబంధ బోధకము	53

29.	సముచ్చయ బోధకము	55
30.	విస్మయాది బోధకము	55
31.	సంధులు	56
32.	స్వర సంధి	57
33.	హల్సంధి	60
34.	విసర్గ సంధి	61
35.	సమాసములు	62
36.	అంకెలు	68
37.	హిందీలోని ఇతర భాషాశబ్దాలు	73
38.	పుంలింగ్ - స్త్రీలింగ్ శబ్దాలు	76
39.	స్త్రీలింగ్ - పుంలింగ్ శబ్దాలు	78
40.	పుంలింగ్ బహువచనము	78
41.	స్త్రీలింగ్ బహువచనము	79
42.	వ్యతిరేకార్థ శబ్దములు	80
43.	శరీర భాగాలు	81
44.	కూరగాయలు, పండ్లు	81
45.	ధాన్యము	82
46.	బంధువులు	84
47.	అనుబంధము	86
48.	ఉపసర్గలు	86
49.	ప్రత్యయములు	90
50.	కొన్ని శబ్దముల అర్థములు	95
51.	సర్వనామములు	95
52.	కాలము	97
53.	వృక్షములు	97
54.	ఆకుకూరలు	98
55.	పూవులు	98
56.	పచ్చికాయలు	98
57.	పండిన పండ్లు	98
58.	గడ్డలు	99
59.	ధాన్యములు	99
60.	మృగములు	99

61.	పక్షులు	100
62.	పురుగులు	100
63.	అనేక విధ పదములు	100
64.	సాధారణ హిందీ సంభాషణలు	108
65.	కొన్ని ఉదాహరణలు	110
66.	వర్తమాన కాలము	111
67.	భూతకాలము	116
68.	భవిష్యత్ కాలము	123
69.	కొన్ని పదాలు - వాక్య నిర్మాణము	127
68.	కొన్ని వాక్యాలు	129
70.	నిత్యవ్యవహారంలో దొర్లే కొన్ని వాక్యాలు	131
71.	ప్రశ్నావాక్యాలు	136
72.	మనోభావాలు	140
73.	అర్థవంతమైన వాక్యాలు	142
74.	వృత్తులు	143
75.	కుశల ప్రశ్నలు	145
76.	పర్యాటన	147
77.	రైల్వే స్టేషన్	149
78.	టెలిఫోన్ సంభాషణ	151
79.	హోటల్	153
80.	రహదారి	155
81.	ఆటోరిక్షా	157
82.	పుస్తకాల షాపు	159
83.	ఆరోగ్యము	161
84.	పండ్లు	163
85.	నడవడి	164
86.	ఉత్తరాలు వ్రాయడం	165
87.	మిత్రుడికి ఉత్తరం	165
88.	పుస్తక విక్రేతకు ఉత్తరం	169
88.	సెలవు కొరకు లేఖ	173

బిజినెస్ అక్కౌంటెన్సీ కోర్స్

ప్రతిభావంతమైన అక్కౌంటెంట్‌గా మారాలని ఉందా ? మీకు మీరు స్వంతంగా ఉపాధి సాధించాలనుకుంటున్నారా ? ఈ రోజున అనేక షాపులు, వాణిజ్య సంస్థల్లో అక్కౌంటెంట్‌ల అవసరం ఎంతో ఉంది.

అకౌంటెన్సీ నేర్చుకుని అనేక షాపుల్లో పార్ట్ టైమ్ చేస్తూ స్వయం ఉపాధి పొందండి. రూ.50/- లకే

ఇది కె.యస్. రావు అపూర్వ సృష్టి

భారతదేశ యాత్రాదర్శిని

భారతదేశంలోని అనేక పుణ్యక్షేత్రాలేకాక అన్ని టూరిస్ట్‌ప్లేస్‌ల గురించి వివరంగా తెలియచెప్పటంతోపాటు ప్రతి ప్రదేశంలో వసతి, ప్రయాణ సౌకర్యాలు వివరాల గల పుస్తకరాజం వెల రూ.90/- ఎం.ఓ. పంపండి. రిజిష్టర్డ్ పోస్టులో సంపూర్ణ యాత్రాదర్శిని బుక్ పొందండి.

ఇది మైథిలీ వెంకటేశ్వరరావు విశిష్ట రచన

ఇంగ్లీషు - ఇంగ్లీషు - తెలుగు డిక్షనరీ

స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకొనే వారికి తప్పని సరిగా అవసరమయ్యే డిక్షనరీ

370 పేజీలు రూ. 50/-లకే

సరస్వతి పబ్లికేషన్స్

సత్యనారాయణపురం

విజయవాడ - 11

హిందీ - తెలుగు వ్యాకరణ స్వరూపము

తెలుగుభాషా భాషీయులకు హిందీ వ్యాకరణము వ్రాయునపుడు హిందీ మరియు తెలుగు వ్యాకరణముల రూపసామ్యము వీలైనంతవరకు చూడాలి. అలా కానప్పుడు రెండు వ్యాకరణాల త్రోవలు వేరు వేరైపోయి, విద్యార్థులు తికమక పడిపోతారు. అందువలన రెండు భాషలకున్న రూపసామ్యాన్ని, వీలున్నచోట్ల, చూపిస్తూ వుంటాను. అన్ని భాషలలోని సంధులు, సమాసాలు, లింగ వచనాలు వగైరాలు సంస్కృతము యొక్క ఒరవడిలో నడచినవే గాన, భాషలు వేరు తప్ప, విషయాలలో భేదముండదు. అయితే కొన్ని భాషలలో స్త్రీలింగ, పుంలింగ, నపుంసక లింగాలు మూడూ వున్నాయి. కొన్ని భాషలలో నపుంసక లింగము లేదు. హిందీలో నపుంసక లింగము లేదు, తెలుగులో వుంది. అందువలన హిందీలో లింగబాధ ఎక్కువ, తెలుగులో తక్కువ. అలాగే హిందీలో 'నే' ప్రత్యయమున్నది, తెలుగులో లేదు. ఇది కూడా హిందీయేతర భాషల వారికి చికాకు పెడుతూ వుంటుంది. దీనితోపాటు తెలుగులో నపుంసక లింగముండుటచేత భూత కాలపు బాధ తక్కువ, హిందీలో నపుంసకలింగము లేదు గాన భూతకాల నిరూపణ కష్టము. ఇంతకు మినహా, హిందీ భాష ఏ భాష కంటే కష్టమయిన భాష కాదు. ఇలాంటి అపూర్వ విషయాలు అన్ని భాషలలోనూ వుంటాయి. ఇక హిందీ వ్యాకరణము వైపు నడుద్దాము.

1. భాగము

హిందీ అక్షర సమూహాము

దేవనాగరి లిపికి, హిందీ లిపికి భేదము లేదు. ఈ లిపిలో 46 అక్షరము లుంటాయి. అక్షరము అనగా క్షరము (నాశనము) కానిది, ఎల్లప్పుడు ఒకే విధముగా నుండునది యని అర్థము. అ,ఆ,ఇ మొదలైన అచ్చులన్నింటిని అక్షరము లంటాము. వీటి యొక్క సమూహాన్ని అక్షర సమూహము లేదా వర్ణసమూహము (Alphabet) అంటున్నాము. క్రింది 44 అక్షరములు మాత్రము హిందీలో వున్నటువంటివి. అవి అచ్చులు - 11, హల్లులు - 33.

2 (1) स्वर (అచ్చులు - Vowels)

అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ఏ	ఐ	ఓ	ఔ	అం	అః
अ	आ	इ	ई	उ	ऊ	ऋ	ए	ऐ	ओ	औ	अं	अः

2 (2) व्यंजन (హల్లులు - Consonants)

క	ఖ	గ	ఘ	ఙ
क	ख	ग	घ	ङ
చ	ఛ	జ	ఝ	ఞ
च	छ	ज	झ	ञ
ట	ఠ	డ	ఢ	ణ
ट	ठ	ड	ढ	ण
త	థ	ద	ధ	న
त	थ	द	ध	न
ప	ఫ	బ	భ	మ
प	फ	ब	भ	म

య ర ల వ శ ష స హ

य र ल व श ष स ह

(1) **स्वर** (స్వరములు లేక అచ్చులు) - ఇవి మరొక అక్షరము సహాయమును కోరవు. హిందీ భాషలో అచ్చులను స్వరము లంటాము. ఈ అచ్చుల సహాయముతో హల్లు లుచ్ఛరించబడుతాయి. హిందీ భాషలో 11 అచ్చులున్నాయి. ఉదా:-

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఏ ఐ ఓ ఔ అం అః

अ आ इ ई उ ऊ ऋ ए ऐ ओ औ अं अः

(2) **व्यंजन** (హల్లులు) - ఇవి అచ్చుల సహాయము లేకుండా ఉచ్ఛరించుటకు వీలుకాదు. హల్లులు 33.

క	ఖ	గ	ఘ	ఙ		చ	ఛ	జ	ఝ	ఞ			
क	ख	ग	घ	ङ		च	छ	ज	झ	ञ			
ట	ఠ	డ	ఢ	ణ		త	థ	ద	ధ	న			
ट	ठ	ड	ढ	ण		त	थ	द	ध	न			
ప	ఫ	బ	భ	మ		య	ర	ల	వ	శ	ష	స	హ
प	फ	ब	भ	म		य	र	ल	व	श	ष	स	ह

व्यंजन के वर्ग (హల్లుల సముదాయము)

क ख ग घ ङ	'క' వర్గము
క ఖ గ ఘ ఙ	
च छ ज झ ञ	'చ' వర్గము
చ ఛ జ ఝ ఞ	
ट ठ ड ढ ण	'ట' వర్గము
ట ఠ డ ఢ ణ	
त थ द ध न	'త' వర్గము
త థ ద ధ న	
प फ ब भ म	'ప' వర్గము
ప ఫ బ భ మ	

ये स्पर्श वर्ग है। ఇవి స్పర్శ (త్రాకు) వర్ణములు. అనగా వీటిని ఉచ్ఛరించునపుడు నాలుక అంగిలిని తాకుతుంది - అందువలన వీటిని అంతస్థము లన్నారు.

య ర ల వ

य र ल व - అంతస్థములు

శ ష స హ

श ष स ह - ఇవి ఊష్మములు. వీటిని ఉచ్ఛరించునపుడు ఒక రకమైన శబ్దము వస్తుంది.

3. बारहखडी

(బారహాఖడీ - గుణింతము)

తెలుగులో మాదిరిగానే హిందీలో కూడా గుణింతా లున్నాయి. గుణింతమును హిందీలో బారహాఖడీ అంటారు. హల్లులకు అనేక రకమైన ఉచ్చారణ లేర్పడుట కొరకు, హల్లులకు అచ్చులను కలుపవలసి యుంటుంది. హల్లులతో అచ్చులు కలసినపుడు, అచ్చులు పొందు మార్పును 'మాత్ర' (గుర్తు) అంటారు. హల్లులతో కలియునపుడు ప్రతి యచ్చునకు ఒక మాత్ర వస్తుంది. హల్లులతో మాత్రలను కలుపడాన్నే బారహాఖడీ (గుణింతము) అంటున్నారు. ఈ భాగములో స్వరములు (అచ్చులు) వాటి గుర్తులు (మాత్రలు) హిందీ గుణింతాలను చూద్దాము.

	హిందీ అక్షరము	గుర్తు	తెలుగు అక్షరము	గుర్తు
1.	आ	ा	ఆ	ా
2.	इ	ि	ఇ	ి
3.	ई	ी	ఈ	ీ
4.	उ	ु	ఉ	ు
5.	ऊ	ू	ఊ	ూ
6.	ऋ	ृ	ఋ	ృ
7.	ए	े	ఏ	ే
8.	ऐ	ै	ఐ	ై
9.	ओ	ो	ఓ	ో

10.	औ	ौ	ఔ	ౌ
11.	अं		అం	ం
12.	अः	ः	అః	ః

क् 'క్' తో చేర్చిన గుణింతము (బారహఖడీ)

1.	क्	+	आ	=	का	క్	+	ఆ	=	కా
2.	क्	+	इ	=	कि	క్	+	ఇ	=	కి
3.	क्	+	ई	=	की	క్	+	ఈ	=	కీ
4.	क्	+	उ	=	कु	క్	+	ఉ	=	కు
5.	क्	+	ऊ	=	कू	క్	+	ఊ	=	కూ
6.	क्	+	ऋ	=	कृ	క్	+	ఋ	=	కృ
7.	क्	+	ए	=	के	క్	+	ఏ	=	కే
8.	क्	+	ऐ	=	कै	క్	+	ఐ	=	కై
9.	क्	+	ओ	=	को	క్	+	ఒ	=	కో
10.	क्	+	औ	=	कौ	క్	+	ఔ	=	కౌ
11.	क्	+	अं	=	कं	క్	+	అం	=	కం
12.	क्	+	अः	=	कः	క్	+	అః	=	కః

సూచన :- హిందీలో, పొల్లులేని కె,కొ - లు రెండూ వుండవు. ఇలాగే అన్ని గుణింతాలలో పొల్లులేని ఏత్వాలు, ఒత్వాలు ఉండవు. దీర్ఘ ఏత్వాలు, ఓత్వాలే గుణింతాలలో వుంటాయి.

बारहखडी (బారహఖడీ) - గుణింతములు

1)	క	కా	కి	కీ	కు	కూ	కృ	కే	కై	కో	కౌ	కం	కః
	क	का	कि	की	कु	कू	कृ	के	कै	को	कौ	कं	कः
2)	ఖ	ఖా	ఖి	ఖీ	ఖు	ఖూ	ఖృ	ఖే	ఖై	ఖో	ఖౌ	ఖం	ఖః
	ख	खा	खि	खी	खु	खू	खृ	खे	खै	खो	खौ	खं	खः
3)	గ	గా	గి	గీ	గు	గూ	గృ	గే	గై	గో	గౌ	గం	గః
	ग	गा	गि	गी	गु	गू	गृ	गे	गै	गो	गौ	गं	गः
4)	ఘ	ఘా	ఘి	ఘీ	ఘు	ఘూ	ఘృ	ఘే	ఘై	ఘో	ఘౌ	ఘం	ఘః
	घ	घा	घि	घी	घु	घू	घृ	घे	घै	घो	घौ	घं	घः
5)	చ	చా	చి	చీ	చు	చూ	చృ	చే	చై	చో	చౌ	చం	చః
	च	चा	चि	ची	चु	चू	चृ	चे	चै	चो	चौ	चं	चः

6)	ఛ	ఛా	ఛి	ఛీ	ఛు	ఛూ	ఛృ	ఛే	ఛై	ఛో	ఛౌ	ఛం	ఛః
	छ	छा	छि	छी	छु	छू	छृ	छे	छै	छो	छौ	छं	छः
7)	జ	జా	జి	జీ	జు	జూ	జృ	జే	జై	జో	జౌ	జం	జః
	ज	जा	जि	जी	जु	जू	जृ	जे	जै	जो	जौ	जं	जः
8)	ఝ	ఝా	ఝి	ఝీ	ఝు	ఝూ	ఝృ	ఝే	ఝై	ఝో	ఝౌ	ఝం	ఝః
	झ	झा	झि	झी	झु	झू	झृ	झे	झै	झो	झौ	झं	झः
9)	ట	టా	టి	టీ	టు	టూ	టృ	టే	టై	టో	టౌ	టం	టః
	ट	टा	टि	टी	टु	टू	टृ	टे	टै	टो	टौ	टं	टः
10)	ఠ	ఠా	ఠి	ఠీ	ఠు	ఠూ	ఠృ	ఠే	ఠై	ఠో	ఠౌ	ఠం	ఠః
	ठ	ठा	ठि	ठी	ठु	ठू	ठृ	ठे	ठै	ठो	ठौ	ठं	ठः
11)	డ	డా	డి	డీ	డు	డూ	డృ	డే	డై	డో	డౌ	డం	డః
	ड	डा	डि	डी	डु	डू	डृ	डे	डै	डो	डौ	डं	डः

(మిగతా గుణింతాలన్నీ పై మాదిరిగానే వుంటాయి.)

12)	ర	రా	రి	రీ	రు	రూ	రృ	రే	రై	రో	రౌ	రం	రః
	र	रा	रि	री	रु	रू	रृ	रे	रै	रो	रौ	रं	रः
13)	హ	హా	హి	హీ	హు	హూ	హృ	హే	హై	హో	హౌ	హం	హః
	ह	हा	हि	ही	हु	हू	हृ	हे	है	हो	हौ	हं	हः

'ల' గుణింతము నుండి 'స' గుణింతము వరకు 'క' గుణింతము మాదిరే

కొన్ని సంయుక్తాక్షరములు

1)	క+ర	-	క్ర	-	क+र	–	क्र
2)	ఖ+ర	-	ఖ్ర	-	ख+र	–	ख्र
3)	గ+ర	-	గ్ర	-	ग+र	-	ग्र
4)	త+ర	-	త్ర	-	त+र	-	त्र
5)	ద+ధ	-	ద్ధ	-	द+ध	-	द्ध
6)	ద+భ	-	ద్భ	-	द+भ	-	द्भ, द्‌भ
7)	ద+మ	-	ద్మ	-	द+म	-	द्म
8)	ద+య	-	ద్య	-	द+य	-	द्य

9)	ద+వ	-	ద్వ	-	द+व	-	द्व
10)	ర+క	-	ర్క	-	र+क	-	र्क
11)	ర+గ	-	ర్గ	-	र+ग	-	र्ग

(ఇలా 'ర'కు వచ్చు ఒత్తులన్నింటికి 'ర' కారము కొరకు అక్షరముల పైన పైవిధముగా రేఫ వస్తుంది)

12)	శ+ర	-	श+र	-	శ్ర	-	श्र
13)	హ+న	-	ह+न	-	హ్న	-	ह्न
14)	హ+మ	-	ह+म	-	హ్మ	-	ह्म
15)	హ+య	-	ह+य	-	హ్య	-	ह्य
16)	హ+ర	-	ह+र	-	హ్ర	-	ह्र
17)	హ+ల	-	ह+ल	-	హ్ల	-	ह्ल
18)	హ+వ	-	ह+व	-	హ్వ	-	ह्व

(మిగతా వత్తులన్నీ 'క'కు 'క' వత్తులలాగే వుంటాయి. అనగా क्क (క్క)లాగా వుంటాయి. చాలా వత్తులు మొదటి అక్షరములోని నిలువు గీతను (।) తొలగించి తరువాత అక్షరములు పూర్తిగా వ్రాయుట వలన ఏర్పడుతాయి - ఉదా:- ग्ग (గ్గ), च्च (చ్చ), ख्ख (ఖ్ఖ).

తెలుగు; హిందీ భాషా వ్యాకరణముల స్వరూపము

(हिंदी और तेलुगु व्याकरण का स्वरूप)

किसी भाषा के पूर्ण ज्ञान के लिए उसके व्याकरण को जानकारी रखना भी आवश्यक हैं। हिंदी मे जो 'ने' विभक्ति हैं, वह तेलुगु मे नही हैं। यह 'ने' को हिंदी मे प्रत्यय कारक कहते हैं, तेलुगु मे इस कारक के स्थान मे 'डु, मु, उ, लु' आते हैं। तेलुगु मे पुंलिंग और स्त्रीलिंग के साथ नपुंसक लिंग भी है। हिंदी में नपुंसक लिंग नही हैं। तेलुगु मे कर्ता के अनुसार क्रिया बदलती हैं, हिंदी में भी 'ने' प्रत्यय कर्ता के साथ न रहने के समय, कर्ता के अनुसार क्रिया बंदलती रहती हैं। वर्तमान और भविष्यतकाल मे हिंदी और तेलुगुं के वाक्यों के कर्ता के अनुसार ही क्रियाएँ बदलर्ती रहती हैं। भूतकाल में जो सकर्मक कर्म आते हैं, उस समय थोडी

परेशानी उठानी पडती है। इसके विषय मे अनुभवियो को कोई परेशानी नहीं है। मगर नये विद्यार्थियों को यह 'ने' प्रत्यय गल्तियो की ओर ले जाता है। हिंदी में सकर्मक और अकर्मक कर्म है। क्रिया को 'किसको' शब्द से प्रश्न करने पर अगर जवाब आता है तो वह सकर्मक और जवाब नहीं आया तो अकर्मक हो जाता है। माने रामने रोटी खायी वाक्य मे की क्रिया को 'किसको खाया ?' वाला प्रश्न करने पर जवाब आयेगा कि रोटी को (రొట్టెను తిన్నాను అని జవాబు వస్తుంది). ऐसा जवाब आनेवाली क्रिया सकर्मक क्रिया होती है। ऐसे ही 'राम कुर्सी पर बैठा' वाले वाक्य मे की क्रिया 'बैठा' के साथ किसको बैठता हैं? (దేనిని కూర్చుంటున్నావు?) वाला प्रश्न करने पर उसका जवाब नहीं आता। तब वह क्रिया अकर्मक क्रिया मानी जाती हैं।

हिंदी में एक ही सर्वनाम में स्थानांतर से अर्थ भेद होने की आवश्यकता है। तेलुगु में स्त्रीलिंग केलिए अलग पुलिंग केलिये अलग और नपुंसक लिंग के लिये अलग सर्वनाम है। हिंदी मे इतने सर्वनाम नही हैं। तेलुगु में विशेषण संज्ञा के अनुसार नहीं बदलते। हिंदी में बदल जाते हैं। तेलुगू में तीनों लिंग के लिये अलग-अलग क्रियाएँ हैं । हिंदी मे पुरुषवाचक प्राणियों केलिए पुंलिंगों और स्त्रीवाचक प्राणियो केलिए स्त्रीलिंगों का इस्तेमाल करते हैं, बाकी अप्राणियों की, माने स्थावर वस्तुओ की क्रियाएँ कुछ पुंलिंग और कुछ स्त्रीलिंग, मानी जाती है। इसलिए नये शिक्षार्थी, यह समझ पा रहा है कि कौन सी चीज पुंलिंग है और कौन सी स्त्रीलिंग। यह लिंग की कठिनाई कई ग्रंथों के पढने और कई सज्जनो के मुँह से सुनकर, अनुभव पाने के बाद ही, दूर हो सकती है। दोनों भाषाओं में, संबंध बोधक (సంబంధమును తెలుపు శబ్దాలు) शब्दों के साथ कभी विभक्ती आती है और कभी नही भी आती है। समुच्चय बोधक (రెండు వస్తువులను, మనుష్యులను వగైరాలను కలుపు అవ్యయాలు) अव्यय तेलुगु में ज्यादातर नहीं आते । हिंदी में ज्यादातर आते हैं । तेलुगु में हिदी से अधिक विभक्तियाँ भी हैं। हिंदी भाषा हलंत भाषा है, उस हलंत केलिए नीचे एक लकीर (क्) का चिह्न होता हैं। यह चिह्न जहाँ नहीं होता है, वहाँ स्वरात समझना होगा। तेलुगु में स्वरांत शब्द ही रहते हैं। हलंत नही।

(పై హింది భాషకు తెలుగు యనువాదము - ఏ భాషా జ్ఞానము పూర్తిగా పొందాలన్నా, దాని వ్యాకరణాన్ని కూడా తెలిసికొని యుండుటవసరం. హిందీలోనున్న 'నే' ప్రత్యయము

తెలుగులో లేదు. ఈ 'నే' ప్రత్యయాన్ని హిందీలో ప్రథమ కారకమంటారు. ఈ కారకస్థానంలో, తెలుగులో, 'డు,ము,వు,లు' అను విభక్తులొస్తాయి. తెలుగులో స్త్రీ, పుం, నపుంసక లింగాలున్నాయి. హిందీలో నపుంసక లింగము లేదు. తెలుగులో కర్తను బట్టి క్రియ మారినట్లుగానే హిందీలో కూడా క్రియ మారుతుంది గాని; కర్తకు 'నే' ప్రత్యయ మొచ్చినప్పుడు క్రియ కర్మను బట్టి మారుతుంది. ఈ 'నే' ప్రత్యయము వచ్చినప్పుడే, వాక్యనిర్మాణము కొరకు ఎంతో యనుభవ మవసరమవుతున్నది. వర్తమాన, భవిష్యత్తు కాలాల్లో రెండు భాషలలో తేడాలేమీ వుండవు. భూత కాలములో, సకర్మక క్రియలయినపుడు 'నే' ప్రత్యయము తప్పకుండా వస్తుంది, అది వచ్చినప్పుడు కర్మను బట్టి క్రియను మార్చాలను విషయము గుర్తుంచుకోవాలి. అనుభవమున్నవారికి ఈ 'నే' ప్రత్యయము వలన గడబిడ ఏమీ యుండదు. ఈ సకర్మక, అకర్మక క్రియలను తెలిసికోవడానికి ఒక మంచి సూత్రాన్ని ఏర్పరచారు. అదేమంటే, వాక్యములో కర్త, కర్మ, క్రియలున్నప్పుడు, అందులోని క్రియను 'దేనిని' అని ప్రశ్నించాలి. అప్పుడు పండు తిన్నానని గాని, అన్నము తిన్నానని గాని జవాబు వస్తుంది. అపుడు ఆ వాక్యములోని క్రియ సకర్మక క్రియ అవుతుంది. అలా అయినపుడు తప్పకుండా 'నే' ప్రత్యయము కర్త వెంట ఉండి తీరాలి. అకర్మక క్రియ అయినప్పుడు ప్రశ్నకు జవాబుండదు. 'నేను కూర్చున్నాను' అన్నప్పుడు, దేనిని కూర్చున్నావు? ఎవరిని కూర్చున్నావు? అన్న ప్రశ్నలకు జవాబు లుండవు. అలా జవాబులు లేని క్రియలు అకర్మక క్రియలని తేల్చారు. ఆ క్రియలొచ్చినపుడు కర్తకు 'నే' ప్రత్యయము రాదు, అక్కడ కర్తను బట్టియే క్రియ మారుతూ వుంటుంది.

హిందీలో ఒకే సర్వనామము యొక్క అర్థము ఆయాస్థానాలను బట్టి మారుతూ వుంటుంది. తెలుగులో అన్ని లింగాలకు (మూడు లింగాలకు) వేరు వేరు సర్వనామాలున్నాయి. హిందీలో సర్వనామాలు తెలుగులో వున్నన్ని లేవు. తెలుగులోని విశేషణాలు నామవాచకములను బట్టి మారవు. హిందీలో మారిపోతాయి. తెలుగులో మూడులింగాలకు వేరు వేరు క్రియలున్నాయి, హిందీలో అలా లేవు. జంగముల (కదలునవి) లోని పురుష వాచకములకు పుంలింగము, స్త్రీ వాచకములకు స్త్రీలింగము వాడుట జరుగుతుంది. మిగతా స్థావరముల (కదలనివాటి) వద్దనే లింగములను గురించిన పెద్ద చిక్కు. ఈ స్థావర వస్తువులకు హిందీలో కొన్ని స్త్రీలింగాలుంటాయి. కొన్ని పుంలింగాలుంటాయి. ఈ సమస్యా పరిష్కారానికి అనుభవజ్ఞులు కూడా అనుమానములో పడిపోతుంటారు. అయితే, అనుభవజ్ఞులకు, అనుభవలేని వారికున్నంత బాధ యుండదు. వీటిని గురించి బాగా గుర్తుంచుకోవాలంటే అనేక గ్రంథాలు చదువాలి,పెద్దలవద్ద తెలిసికొంటూ వుండాలి, బాగా అలవాటు పడాలి. సంబంధ బోధకాలు (రెండు వస్తువుల లేదా యిద్దరు వ్యక్తుల

సంబంధాలను తెలుపు శబ్దాలు) రెండు భాషలలో సమానంగానే వుంటాయి. అయితే ఈ సంబంధ బోధకములయిన 'లేకుండా, కారణాన, వరకు, లోపల, దగ్గర' మొదలైన శబ్దాలతో తెలుగులో ఒకప్పుడు విభక్తి వస్తుంది, కొన్ని సమయాలలో రాకుండా కూడా వుండడము జరుగుతుంది. సముచ్చయ బోధకములయిన 'మరియు, లేక, ఎందుకంటే, ఇందుచేత, అయినప్పటికి' మొదలైన శబ్దాలు తెలుగులో ఎక్కువగా ఉపయోగించ బడవు, హిందీలో ఎక్కువగా ఉపయోగింపబడుతాయి. తెలుగులో హిందీలో కంటే విభక్తు లెక్కువకూడాను.

హిందీ హలంతభాష. అది హలంత మని తెలియడానికి అక్షరము క్రింద ఒక గీతను (क् - క్) గుర్తుకు ఉంచుతారు. ఈ చిహ్నము లేనప్పుడు స్వరాంతమని (చివర అచ్చు అని) తెలిసిపోతుంది. తెలుగులో అన్నీ స్వరాంత (అచ్చులు చివరనుండు) శబ్దాలే, హలంత (హల్లులు చివరిలోనుండు) శబ్దాలుండనే యుండవు.

భాషా భాగములు (Parts of Speech)

మనము మాట్లాడునపుడు గాని, వ్రాసేటపుడప్పుడు గాని, మన మనస్సులలోని భావాలను వాక్యాలలో చెప్తాము. పదముల కలయికతో వాక్యము లేర్పడుతాయి. అవి చేయు పనిని బట్టి పదాలను ఎనిమిది రకాలుగా విభజించారు.

ఏ భాషలోనయినా ఈ ఎనిమిది రకముల శబ్ద భేదాలుంటాయి. వ్యాకరణము ద్వారా యితర భాషలను నేర్చుకొనుటకు ఈ శబ్ద భేదాలు బాగా తెలిసి కొనియుండడ మవసరము. ఇప్పుడు ఆ భాషా భాగములను వేరు వేరుగా వివరించిన యెడల, క్రొత్తగా హిందీ నేర్చుకొనువారికి ఎంతో ఉపయోగకారులవుతాయి. ఈ ఎనిమిది భాగములు క్షుణ్ణంగా తెలిసికొనని వారికే భాషా వంటబట్టదు.

I. संज्ञा (నామవాచకము - Noun)

किसी व्यक्ति, वस्तु या भाव के नाम को बतानेवाले शब्दों को संज्ञा कहते हैं। संज्ञा में रहनेवाले सारे शब्द बदलते हैं। अतः इन्हें विकारी (बदलनेवाले) शब्द कहते हैं।

(ఒక వస్తువు, వ్యక్తి, లేదా భావము యొక్క పేరును తెలియజేయు శబ్దాలను నామవాచకము లంటాము. నామవాచక శబ్దాలన్ని మార్పులు చెందుతూ వుంటాయి. అందువలన వీటిని వికారీ శబ్దాలంటారు.)

తెలుగు నామవాచకములో కర్తరి ప్రయోగ సమయములో, కర్తకు 'డు,ము,వు,లు,'

అను విభక్తులు చేర్చబడుతాయి. నామవాచకములు, రెండు భాషలలోను, ప్రధానమైనవి మూడు. (1) వ్యక్తి వాచకము (2) జాతి వాచకము (3) భావ వాచకము

(I) व्यक्ति वाचक संज्ञा (Proper Noun)

जिनसे एक ही व्यक्ति या वस्तु मालूम हो, वे व्यक्ति वाचक संज्ञाएँ हैं।

(ఒక వస్తువును గాని, ఒక వ్యక్తిని గాని తెలుపు నామవాచకములన్నీ వ్యక్తి వాచకములు. ఈ నామవాచకముల ద్వారా ఎన్నో వస్తువులు, ఎందరో వ్యక్తులు స్ఫురణకు రారు. ఒకే వస్తువు వస్తుంది.)

ఉదా:- ఢిల్లీ, గంగానది, దశరథుడు, హిమాలయము మొదలగునవి.

హింది -दिल्ली, गंगा, दशरथ, हिमालय आदि।

(II) जाति वाचक संज्ञा (Common Noun)

एक जाति के सब पदार्थों की, समान रूप से जानकारी होनेवाले शब्द जाति वाचक संज्ञाएँ हैं। जैसे आदमी, शेर, पहाड, नदी आदि। यहाँ सभी आदमियों, शेरों, पहाडों, नदियो आदि का बोध होता है, किसी एक विशेष वस्तु पदार्थ या व्यक्ति का बोध नहीं।

(ఏదో యొక జాతి యొక్క పదార్థము లన్నింటిని, సమానరూపముగా తెలియజేయు నామవాచకములను జాతివాచక నామవాచకము లంటారు - ఇలాంటి సమయములో ఏదో యొక వ్యక్తి, పదార్థము, స్థానము బోధపడదు.

ఉదా:- మనుష్యుడు (आदमी), సింహము (शेर), పర్వతము (पहाड), నది (नदी) మొదలైనవి అనేకము లుంటాయి.

(III) भाव वाचक संज्ञाएँ

इन में पदार्थों के धर्म, गुण, दोष, अवस्था, व्यापार, भावना आदि जाने जाते हैं। इन पदार्थों का आकार, रूप आदि कोई नहीं रहता। उदाहरण :- मिठास (తియ్యదనము), सौंदर्य (అందము), नीचता (నీచత్వము), लडकपन (చిన్నతనము), यौवन (యౌవనము), चोरी (దొంగతనము), पढाई (చదువు), दौड (పరుగు), हर्ष (సంతోషము), भय (భయము), शोक (దుఃఖము), रोष (కోపము) आदि।

(భావవాచక నామవాచకముల ద్వారా అన్ని పదార్థముల ధర్మము, గుణము, దోషము,

స్థితి, పని, భావము మొదలైనవి తెలుస్తాయి. ఈ పదార్థములకు రూపాకారము లుండవు, కనుపించవు.)

ఉదా:- యౌవనము(**यौवन**), తియ్యదనము (**मिठास**), అందము (**सौंदर्य**), నీచత్వము (**नीचता**), తెల్లదనము (**सफेदी**), జ్వరము (**ज्वर**), వ్యాకరణము (**व्याकरण**), మెళుకువ (**जागरण**) మొదలైనవి.

ఈ భావవాచక సంజ్ఞలు, జాతివాచక, సర్వనామ, విశేషణ, క్రియ, అవ్యయ శబ్దాలద్వారా ఏర్పడుతాయి. క్రింద యిచ్చు నామ వాచకములు హిందీ, తెలుగుకు సంబంధించినవి-

హిందీలో	**తెలుగులో**
(క) **జాతివాచక నామవాచకము - భావవాచకము**	**జాతివాచక నామవాచకము - భావవాచకము**
मित्र – मित्रता	మిత్రుడు - మిత్రత్వము
मनुष्य – मनुष्यत्व	మనుష్యుడు - మనుష్యత్వము
(ఖ) **सर्वनाम के द्वारा –**	**సర్వనామములనుండి -**
अहम – अहमत्व, अहंकार	అహమ్ - అహంభావము
अपना – अपनापन	తన - స్వంతము
(గ) **विशेषण से –**	**విశేషణముల నుండి -**
चतुर से चतुराई	చతురతగల నుండి చాతుర్యము
मीठा से मिठास	తియ్యని - నుండి తియ్యదనము
मोटा से मोटाई	లావైన నుండి లావుతవము
बुरा से बुराई	చెడ్డ నుండి చెడుతనము
सुंदर से सुंदरता	అందమైన నుండి అందము
(ఘ) **क्रिया से**	**క్రియనుండి -**
चढना से चढाई	ఎక్కుట నుండి ఎక్కుడు
सजाना से सजावट	అలంకరించుట నుండి అలంకారము
घबराना से घबराहट	గాబరాపడుట నుండి గాబర(తికమక)
चलना से चाल्	నడచుట నుండి నడక
दौडना से दौड	పరుగెత్తుట నుండి పరుగు
लडना से लडाई	పోట్లాడుట నుండి పోట్లాట

(ఞ) अव्यय से	అవ్యయము నుండి -
मिथ्या से मिथ्यात्व	బూటకము నుండి బూటకత్వము
यदार्थ से यदार्थत्व	నిజము నుండి నిజాయితీ

कारक (విభక్తులు)

హిందీ	తెలుగు
कर्ता कारक - ने	డు, ము, వు,లు
कर्म कारक - को	ని, ను, కి, కు, లన్, కూర్చి, గురించి
करण कारक - से	చేత, చే, తోడ, తో,
संप्रदान कारक - को	కొరకు, కై
(के लिए, के वास्ते)	
अपादान कारक - से	వలన, పట్టి, కంటె, నుండి
संबंध कारक -	కి, కు, యొక్క, లో, లోపల
का, के, की	
अधिकरण कारक -	అందు, పైన
में, पर	

उदाहरण	ఉదాహరణములు
I **कर्ता कारक वाक्य**	**ప్రథమా విభక్తి వాక్యములు**
(1) राम ने खाया	రాముడు తినెను.
(2) कृष्ण बैठा	కృష్ణుడు కూర్చొనెను.
(3) फूल कहाँ है?	పుష్పము ఎక్కడ వున్నది?
(4) वस्तु अच्छी है	వస్తువు మంచిది.
II **कर्म कारक - वाक्य**	**ద్వితీయా విభక్తి వాక్యములు**
(1) राम को बुलाओ	రాముని పిలువండి.
(2) पुस्तक को लाओ	పుస్తకమును తీసికొనిరండి.
(3) बच्चों को बुलाओ	పిల్లలను పిలవండి
(4) उसको कुछ न समझिये	వానిని గురించి లెక్కచేయకండి.

III करण कारक वाक्य	**తృతీయా విభక్తి వాక్యములు**
(1) इससे वह आता है	ఇందుచేత వాడు వచ్చుచున్నాడు.
(2) कलम से लिखा	కలముతో వ్రాసెను.
(3) उससे कराओ	వానిచే చేయించుము.
IV संप्रदान वाक्य	**చతుర్థీ విభక్తి వాక్యములు**
(1) उस को किताब दो –	అతనికి (కొరకు) పుస్తకమునివ్వండి.
(2) इस को लाया –	ఇతనికై (కొరకు) తెచ్చాను.
V अपादान वाक्य	**పంచమీ విభక్తి వాక్యములు**
(1) उस से नुकसान हुआ	అతని వలన నష్టమొచ్చినది.
(2) पेड़ से पत्ता गिरा	చెట్టు నుండి ఆకు రాలింది.
(3) राम से बडा है	రాముని కంటె పెద్దవాడు.
(4) तुम्हारे करने से काम हुआ	నీవు చేయుట వలన పనయింది.
VI संबंध कारक वाक्य	**షష్ఠీ విభక్తి వాక్యములు**
राम का भाई –	రామునికి తమ్ముడు.
बूट की पालिश –	బూట్లకు పాలిషు.
दशरथ का बेटा –	దశరథుని యొక్క కుమారుడు.
घर का चोर –	ఇంటిలోని దొంగ
पेट का दर्द –	పొట్టలోని బాధ (నొప్పి).
श्रीनिवास के भाई –	శ్రీనివాసుని సోదరులు.
दशरथ के बेटे –	దశరథుని యొక్క కుమారులు.
VII अधिकरण कारक वाक्य	**సప్తమీ విభక్తి వాక్యములు**
उस के आने में गलती नहीं	వాడు రావడమునందు తప్పులేదు.
खाट पर सोया –	మంచమున నిద్రించెను.
पेड पर चढा –	చెట్టు మీద ఎక్కెను.
घर में है –	ఇంటిలో నున్నాడు.
दूध में पानी है –	పాలలో నీళ్ళున్నాయి.
चट्टान पर चिडिया है –	రాతి పైన పక్షి యున్నది.

लिंग (లింగములు)

हिदी में दो लिग और तेलुगु में तीन लिग है। तेलुगु में पुरुष पुलिग में और स्त्री स्त्रीलिंग में और शेष प्राणी वाचक एवं अप्राणी वाचक शब्द सभी नपुंसक लिंग मे प्रयोग किये जाते हैं। तेलुगु मे नपुंसक लिगो के शब्द, स्त्रीलिंग एव पुंलिंग के अलग - अलग ज्यादातर नहीं हैं। उनके नाम के पहले पुरुष या स्त्री का बोध करानेवाले शब्द जोडे जाते है।

(హిందీలో రెండు లింగములు, (స్త్రీలింగ, పుంలింగములు), తెలుగులో మూడు లింగములు (స్త్రీలింగ, పుంలింగ, నపుంసక లింగములు) వున్నాయి. తెలుగులో పురుషులను పుంలింగములో, స్త్రీలను స్త్రీలింగములో చూపుతారు. లోకములో మిగతా ప్రాణివాచక, అప్రాణివాచక శబ్దాలన్ని నపుంసకలింగములలో వాడబడుచున్నాయి. తెలుగులో నపుంసక లింగముల కొరకు, స్త్రీలింగ పుంలింగములో ఎక్కువగా వేరు వేరు శబ్దాలు లేవు. వాటి పేర్లు తెలియడానికి వాటి పేర్లకు ముందు పురుష లేక స్త్రీ వాచక శబ్దాల నుంచడము జరుగుతుంది.

హిందీలో రెండు లింగము లయినందున స్త్రీలను స్త్రీలింగములో, పురుషులను పుంలింగములో ప్రయోగించుటయే గాక, మిగతా ప్రాణి వాచక, అప్రాణి వాచక శబ్దాలను స్త్రీలింగ పుంలింగములలోనే ఉపయోగించడము జరుగుతున్నది. అందువలన స్థావరములలో ఏది పుంలింగమో, ఏది స్త్రీలింగమో తెలిసికోవడము క్రొత్తవారికి చిక్కు సమస్యగా తయారయింది. అనుభవశీలురకు ఈ లింగ సమస్య అంత చిక్కయినదేమీ కాదు. తెలుగులోని క్రియాంతములలో తేడాలుండవు. హిందీలో క్రియలు వేరు వేరుగా వుంటాయి.)

हिंदी		తెలుగు
लडका दौडता है	-	బాలుడు పరుగెత్తుచున్నాడు.
लडकी दौडती है	-	బాలిక పరుగెత్తుచున్నది.
लडके दौडते है	-	బాలురు పరుగెత్తుచున్నారు.
लडकियाँ दौडती है	-	బాలికలు పరుగెత్తుచున్నారు.

पुँलिंग से स्त्रीलिंग बनाने के नियम - పుంలింగ శబ్దములను స్త్రీలింగములుగా మార్చు విధము.

हिंदी	తెలుగు
पुत्र - पुत्री	పుత్రుడు - పుత్రిక
बंदर - बंदरी	మగకోతి - ఆడకోతి
बाप - माँ	తండ్రి - తల్లి

वचन (వచనము)

हिंदी में दो वचन होते हैं। इसी प्रकार तेलुगु में भी दो ही वचन होते हैं। तेलुगु के एक वचन में 'डु,मु,वु' विभक्तियाँ संस्कृत संज्ञाओं के साथ लगाई जाती है 'लु,रु' विभक्तियाँ बहुवचन में लगाई जाती हैं। 'लु' विभक्ति ज्यादा जगह लगाई जाती है और 'रु' विभक्ति बहुत कम लगाई जाती है। जैसे -

(హిందీలో, తెలుగులో కూడా రెండు వచనములే వున్నాయి. తెలుగు ఏకవచనమునకు, సంస్కృత నామవాచకములతో, 'డు, ము, వు' లను విభక్తులు చేర్చుట జరుగుతుంది - 'లు' 'రు' విభక్తులు బహువచన శబ్దములకు మాత్రము చేర్చబడుతాయి. శబ్దములు బహువచనము లయినప్పుడు 'లు' ఎక్కువ చోట్ల కలుస్తుంది. 'రు' మాత్రము చాలా తక్కువ తావులలో కనిపిస్తుంది - ఉదా॥-)

हिंदी	తెలుగు
लडका - लडके	బాలుడు - బాలురు
मनुष्य - मनुष्य	మనుష్యుడు - మనుష్యులు
पशु - पशु	పశువు - పశువులు
गाय - गाएँ	ఆవు - ఆవులు

(కొన్ని శబ్దాలు ఏకవచన, బహువచనములలో ఒకే మాదిరిగా వుంటాయి. వాటికి విభక్తులు చేరినపుడు మార్పు కనపడుతుంది.

जैसे- ఉదా:- मनुष्यों को (మనుష్యులకు), पशुओं को.(పశువులకు)

(విభక్తులు లేనప్పుడు मनुष्य = మనుష్యులు, पशु = పశువులు గానే వుంటాయి.)

सर्वनाम् (సర్వనామము)

तेलुगु में हिंदी की अपेक्षा सर्वनामों के रूप ज्यादा हैं। उत्तम पुरुष (मैं- నేను, हम- మేము) मध्यम पुरुष (तू- నీవు, तुम- మీరు, आप- తమరు) सर्वनाम दोनों भाषाओं में बराबर है। अन्य पुरुष (वह = అది, ఆమె, వాడు, यह = ఇది,ఈమె,ఈడు, वे = వారు,అవి, ये = ఇవి, వీరు) में स्त्रीलिंग, पुँलिंग, नपुंसक लिंग और निर्देशक (वह- అ, यह- ఈ, वे- అ, ये- ఈ) वाचक सर्वनाम अलग - अलग हैं। जैसे- ఎలాగంటే -

(తెలుగులో హిందీ భాషలో కంటే సర్వనామ రూపాలెక్కువ వున్నాయి. ఉత్తమ పురుష (నేను, మేము) మధ్యమ పురుష (నీవు, మీరు, తమరు) సర్వనామములు రెండు భాషలలో (ఉత్తమ, మధ్యమ) సమానముగానే వుంటాయి. అన్య పురుష (ఉత్తమ, మధ్యమ పురుషులు కాని యితర సర్వనామములు)లో స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ, నిర్దేశము (సూచన)ను తెలియజేయు సర్వనామము లన్నియు వేరువేరుగా ఉంటాయి. ఉదా-

ఉత్తమ పురుష (उत्तम पुरुष)

(1)	मैं आता हूँ	(పుంలింగ క్రియ) - నేను వచ్చుచున్నాను. (పుంలింగము)
(1)	मैं आती हूँ	(స్త్రీలింగ క్రియ) - నేను వచ్చుచున్నాను. (స్త్రీలింగము)
(2)	हम आते हैं	(పుంలింగ బహువచన క్రియ) - మేము వచ్చుచున్నాము (పుం.లిం)
(2)	हम आती हैं	(స్త్రీలింగ బహువచన క్రియ) - మేము వచ్చుచున్నాము. (స్త్రీ.లిం.)
(3)	हम आते हैं	(పుంలింగ బహువచన క్రియ) - మనము వచ్చుచున్నాము (పుం.లిం.)
(3)	हम आती हैं	(స్త్రీలింగ బహువచన క్రియ) -మనము వచ్చుచున్నాము (స్త్రీ.లిం.)

మధ్యమ పురుష (मध्यम पुरुष)

(1)	तू आता है	(పుంలింగ ఏకవచన క్రియ) - నీవు వచ్చుచున్నావు. (పుం)
(1)	तू आती है	(స్త్రీలింగ ఏకవచన క్రియ) - నీవు వచ్చుచున్నావు. (స్త్రీ)
(2)	तुम आते हो	(పుంలింగ గౌరవసూచక క్రియ) - మీరు వచ్చుచున్నారు. (పుం)
(2)	तुम आती ह	(స్త్రీలింగ గౌరవసూచక క్రియ) - మీరు వచ్చుచున్నారు. (స్త్రీ)
(3)	आप आते हैं	(పుంలింగ గౌరవసూచక క్రియ) - తమరు వచ్చుచున్నారు. (పుం)
(3)	आप आती हैं	(స్త్రీలింగ గౌరవసూచక క్రియ) - తమరు వచ్చుచున్నారు (స్త్రీ)

1. अन्यपुरुष एकवचन
(ప్రథమ పురుష ఏకవచనము)

निश्चयवाचक सर्वनाम (నిశ్చయమును తెలుపు సర్వనామము)

(1)	वह आता है (పుం.లిం.ఏకవచనము)	- వాడు లేక అతను వచ్చుచున్నాడు.
(1)	वह आती है (స్త్రీ.లిం. ఏకవచనము)	- ఆమె లేక ఆవిడ వచ్చుచున్నది.
(2)	वह आता है (పుం.లిం. ఏకవచనము)	- అది వచ్చుచున్నది. (స్త్రీ.నపుం.ఏక)

(2) वह आती है (స్త్రీ.లిం. ఏకవచనము) - అది వచ్చుచున్నది. (స్త్రీ.నపుం.ఏక)

(3) यह आता है (పుం.లిం. ఏకవచనము) - వాడు వచ్చుచున్నాడు, ఇతను వచ్చుచున్నాడు. (పుం.లిం.ఏకవచనము)

(3) यह आती है (స్త్రీ.లిం.ఏకవచనము) - ఈమె వచ్చుచున్నది, ఈవిడ వచ్చుచున్నది, - స్త్రీలింగ ఏకవచనము)

(4) यह आता है (హిందీలో నపుంలింగ ఏకవచనము) - ఇది వచ్చుచున్నది. (తెలుగులో నపుంసకం)

(4) यह आती है (హిందీలో నపుంలింగ ఏకవచనము) - ఇది వచ్చుచున్నది. (నపుంసకం)

अन्य पुरुष बहुवचन

(ప్రథమ పురుష బహువచనము)

(1) वे आते है (పుం) - వారు వచ్చుచున్నారు. (పుం)

(1) वे आती है (స్త్రీ) - వారు వచ్చుచున్నారు. (స్త్రీ)

(2) ये आते है (పుం) - వీరు వచ్చుచున్నారు. (పుం)

(2) ये आती है (స్త్రీ) - వీరు వచ్చుచున్నారు. (స్త్రీ)

(3) वे आते है (పుంలింగ బహువచనము) - అవి వచ్చుచున్నవి. (నపుంసక లింగము)

(3) ये आती है (స్త్రీ లింగ బహువచనము) - ఇవి వచ్చుచున్నవి. (నపుంసక లింగము)

अनिश्चयवाचक सर्वनाम एकवचन

(నిశ్చయము తెలియని ఏకవచన సర్వనామములు)

(1) कोई आता है (పుం.ఏకవచనము) - ఎవడో వచ్చుచున్నాడు (పుం)

(1) कोई आती है (స్త్రీలింగ ఏకవచనము) - ఎవతో వచ్చుచున్నది. (స్త్రీ.లిం.)

(2) कोई आते है (పుం. బహువచనము) ఎవ్వరో(మగవారు) వచ్చుచున్నారు.

(2) कोई आती है (స్త్రీలింగ బహువచనము) ఎవ్వరో (ఆడవారు) వచ్చుచున్నారు.

(3) कोई आता है (పుం. ఏకవచనము) - ఏదో వస్తున్నది (నపుంసకము)

(3) कोई आती है (స్త్రీలింగ ఏకవచనము) ఏదో వస్తున్నది (నపుంసకము)

(4) कोई आते है (పుంలింగ బహువచనం) - ఏవో వస్తున్నాయి. (నపుం)

(4) कोई आती है (స్త్రీలింగ బహువచనం) - ఏవో వస్తున్నాయి (నపుం)

(5) कुछ आता है (పుం.ఏక) - కొంత వస్తున్నది (నపుంసకము)

(5) कुछ आती है (స్త్రీ.లిం.ఏక) - కొంత వస్తున్నది (నపుంసకము)

(6) कुछ आते है (పుం.బహు) - కొన్ని వస్తున్నాయి (నపుంసకము)

(6) कुछ आती है (స్త్రీ.లిం.బహు) - కొన్ని వస్తున్నాయి (నపుంసకము)

(హిందీ క్రియలలో మార్పు లెక్కువ వున్నందున ఏది, ఏలింగమో తెలిసికొనుట కనుభవమవసరము తెలుగులో నపుంసకలింగ మున్నది గాన ఆ విషయములో మాత్రము తేలికనిపిస్తుంది).

(7) कुछ आते है (పుం.బహు) - కొందరు(మగవారు) వచ్చుచున్నారు. (పుం)

(7) कुछ आती है (స్త్రీ.లిం.బహు) - కొందరు(ఆడవారు) వచ్చుచున్నారు. (స్త్రీలింగం)

(8) कुछ आता है (పుం.బహు) - కొంత వచ్చుచున్నది. (నపుంసకము)

(8) कुछ आती है (స్త్రీ.లిం.బహు) - కొంత వచ్చుచున్నది. (నపుంసకము)

संबंध वाचक सर्वनाम
(సంబంధమును తెలుపు సర్వనామము)

(1) जो पढेगा, वह पास होगा - చదివినవాడు పాసవుతాడు (పుం)

(1) जो पढेगी वह पास होगी - చదివినావిడ పాసవుతుంది (స్త్రీ)

(2) जो ज्यादा खाता हैं, सो बीमार हो जायेगा - ఎక్కువ తిన్నవాడు జబ్బుపడును. (పుం.)

(2) जो ज्यादा खाती हैं, सो बीमार हो जायेगी -ఎక్కువ తిన్నావిడ జబ్బుపడుతుంది. (స్త్రీ)

प्रश्नवाचक सर्वनाम – एकवचन
(ప్రశ్నల తెలుపు సర్వనామము - ఏకవచనము)

1. कौन आता है? (పుం) - ఎవడు వచ్చుచున్నాడు? (పుం)

1. कौन आती है? (స్త్రీ) - ఎవతె వచ్చుచున్నది? (స్త్రీ)

2. कौन आता है? (పుం) - ఏది వచ్చుచున్నది? (నపుంస)
2. कौन आती है? (పుం) - ఏది వచ్చుచున్నది? (నపుంస)
3. कौन आते है? (పుం.బ) - ఎవరు వచ్చుచున్నారు? (పుం.బ)
3. कौन आती है? (స్త్రీ.బ) - ఎవరు వచ్చుచున్నారు? (స్త్రీ.బ)
4. कौन आते है? (పుం.బ) - ఏవి వచ్చుచున్నవి? (నపుం.బ)
4. कौन आती है? (స్త్రీ.బ) - ఏవి వచ్చుచున్నవి? (నపుం.బ)
5. कौन आ रहे हैं? (పుం.బ) - ఎవరు వచ్చుచూ వున్నారు? (పుం.బ)
5. कौन आ रहा है? (పుం.ఏ) - ఎవడు వచ్చుచూ వున్నాడు? (పుం.ఏ)
6. कौन आ रही है? (స్త్రీ.ఏ) - ఎవతె వచ్చుచూ వున్నది? (స్త్రీ.ఏ)
6. कौन आ रही है? (స్త్రీ.బ) - ఎవర్తెలు వచ్చుచూ వున్నారు (స్త్రీ.బ)
7. कौन आ रहा है? (పుం.ఏ) - ఏది వచ్చుచూ వున్నది (నపుం.ఏ)
8. कौत आ रहे है? (పుం.బ) - ఏవి వచ్చుచూ వున్నవి? (నపుం.బ)

(ఇలా వర్తమాన, భూత, భవిష్యత్కాలములలో, వాటిలోని అంతర్భాగాలలో. పైవిధంగా రెండు భాషలలో, ఆయా భాషలలో, మార్పులు గమనిస్తూ ముందుకు సాగిపోతూ వుండాలి.)

निजवाचक सर्वनाम एकवचन

[శ్రోతలు (వినేవారు), వక్తలు (వినిపించువారు) యిరువురను కలుపుకొని ఉపయోగించుకొని పలుకు ఏకవచన సర్వనామము]

1. मैं अपना काम आप करता हूँ (పుం.ఏ).
   నేను నా పని స్వంతముగా చేసికొంటున్నాను. (పుం.ఏ)
1. मैं अपना काम आप करती हूँ (స్త్రీ.ఏ)
   నేను నా పని స్వంతముగా చేసికొనుచున్నాను. (స్త్రీ.ఏ)
2. हम अपना काम आप करते हैं (పుం.బ)
   మేము మా పనులు స్వంతముగా చేసికొనుచున్నాము. (పుం.బ)
2. हम अपना काम आप करती हैं (స్త్రీ.బ)
   మేము మా పనులు స్వంతముగా చేసికొనుచున్నాము. (స్త్రీ.బ)
3. तू अपना काम आप करता हैं (పుం.ఏ)
   నీవు నీ పని స్వంతముగా చేసికొనుచున్నావు. (పుం.ఏ)

3. तू अपना काम आप करती है (స్త్రీ.ఏ)
నీవు నీ పని స్వంతముగా చేసికొనుచున్నావు. (స్త్రీ.ఏ)

4 तुम अपना काम आप करते हो (గౌరవ శబ్దము బహువచనముకాదు)
మీ పని మీరు స్వంతముగా చేయుచున్నారు. (పుం.ఏ)

4. तुम अपना काम आप करती हो (స్త్రీ.ఏ)
మీరు మీ పని స్వంతముగా చేయుచున్నారు. (స్త్రీ.ఏ)

5. आप अपना काम आप करते हैं (పుం.ఏ).
తమంతు తమ పని స్వంతముగా చేసికొనుచున్నారు. (పుం.ఏ)

5. आप अपना काम आप करती है (స్త్రీ.ఏ)
తమరు తమ పనిని స్వంతముగా చేసికొనుచున్నారు. (స్త్రీ.ఏ)

6. वह अपना काम आप करता है (పుం.ఏ)
వాడు (అతను) తన పని తాను చేసికొనుచున్నాడు. (పుం.ఏ)

6. वह अपना काम आप करती है (స్త్రీ.ఏ)
ఆమె (అది) తన పనిని తాను స్వయముగా చేసికొనుచున్నది (స్త్రీ.ఏ)

7. यह अपना काम आप करता है (పుం.ఏ)
ఇతను (వీడు) తన పని తాను స్వయముగా చేసికొనుచున్నాడు. (పుం.ఏ)

7. यह अपना काम आप करती है (స్త్రీ.ఏ)
ఈమె (ఇది) తన పని తాను చేసికొనుచున్నది. (స్త్రీ.ఏ)

8. वे अपना काम आप करते है (పుం.బ)
వారు (పురుషులు) తమ పనులు తాము చేసికొనుచున్నారు. (పుం.బ)

8. वे अपना काम आप करती है (స్త్రీ.బ)
వారు (స్త్రీలు) తమ పనులు తాము చేసికొనుచున్నారు. (స్త్రీ.బ)

9. वे अपने काम आप करते है (పుం.బ)
అవి తమ పనులు తాము చేసుకొనుచున్నవి (నపుం.బ)

9. वे अपने काम आप करती है (స్త్రీ.బ)
అవి తమ పనులు తాము చేసికొనుచున్నవి. (నపుం.బ)

10. ये अपने काम आप करते है (పుం.బ)
అవి తమ పనులు తాము చేసికొనుచున్నవి (నపుం.బ)

10. ये अपने काम आप करती हैं (స్త్రీ.బ)
అవి తమ పనులు తాము చేసికొనుచున్నవి (నపుం.బ)

సర్వనామముల రూపములు

1. पुरुष वाचक - उत्तम पुरुष - मैं
(పురుష వాచక సర్వనామము - ఉత్తమ పురుష - నేను)

कर्ता कारक - मैं, मैने (నేను)
हम, हमने (మేము)
कर्म कारक - मुझे, मुझ को (నన్ను, నాకు)
हमें, हमको (మమ్ము, మాకు)
करण कारक - मुझ से (నాతో, నాచేత)
हमसे (మాతో, మాచేత)
संप्रदान कारक - मुझे, मुझ को (నాకొరకు, నాకై)
हमें, हमको (మాకొరకు, మాకయి)
अपादान कारक - मुझ से (నావలన, నాకంటె, నానుండి)
हम से (మాకంటె, మానుండి)
संबंध कारक - मेरी, मेरा, मेरे (నాకు, నాయొక్క, నాలో, నాలోపల)
हमारा, हमारे, हमारी (మాకు, మాయొక్క, మాలో, మాలోపల)
अधिकरण कारक - मुझ में, मेझ पर (నాయందు, నాలో)
हम में, हम पर (మాయందు, మాలో)

2. पुरुष वाचक (मध्यम पुरुष) तू
(పురుష వాచక (మధ్యమ పురుష) - నీవు.

कर्ता कारक - तू, तूने (నీవు)
तुम, तुमने (మీరు)
कर्म कारक - तुझे, तुझ को (నిన్ను, నీకు)
तुम्हे, तुमको (మీకు, మిమ్ములను)

10. ये अपने काम आप करती हैं (స్త్రీ.బ)
అవి తమ పనులు తాము చేసికొనుచున్నవి (నపుం.బ)

సర్వనామముల రూపములు

1. पुरुष वाचक – उत्तम पुरुष – मैं
(పురుష వాచక సర్వనామము - ఉత్తమ పురుష - నేను)

कर्ता कारक	–	मैं, मैंने (నేను)
		हम, हमने (మేము)
कर्म कारक	–	मुझे, मुझ को (నన్ను, నాకు)
		हमें, हमको (మమ్ము, మాకు)
करण कारक	–	मुझ से (నాతో, నాచేత)
		हमसे (మాతో, మాచేత)
संप्रदान कारक	–	मुझे, मुझ को (నాకొరకు, నాకై)
		हमें, हमको (మాకొరకు, మాకయి)
अपादान कारक	–	मुझ से (నావలన, నాకంటె, నానుండి)
		हम से (మాకంటె, మానుండి)
संबंध कारक	–	मेरी, मेरा, मेरे (నాకు, నాయొక్క, నాలో, నాలోపల)
		हमारा, हमारे, हमारी (మాకు, మాయొక్క, మాలో, మాలోపల)
अधिकरण कारक	–	मुझ में, मेझ पर (నాయందు, నాలో)
		हम में, हम पर (మాయందు, మాలో)

2. पुरुष वाचक (मध्यम पुरुष) तू
(పురుష వాచక (మధ్యమ పురుష) - నీవు.

कर्ता कारक	–	तू, तूने (నీవు)
		तुम, तुमने (మీరు)
कर्म कारक	–	तुझे, तुझ को (నిన్ను, నీకు)
		तुम्हे, तुमको (మీకు, మిమ్ములను)

		ఆమెలకంటే, ఆమెలనుండి, వాటివలన,వాటికంటే, వాటినుండి
संबंध कारक	-	उसका, उसके, उसकी (వానికి, వానియొక్క, వానిలో, వానిలోపల, ఆమెకి, ఆమెయొక్క, ఆమెలో, ఆమెలోపల దానికి, దానియొక్క, దానిలో, దానిలోపల)
		उनका, उनके, उनकी (వారికి, వారియొక్క, వారిలో, వారిలోపల, ఆమెలకి, ఆమెలయొక్క, ఆమెలలో, ఆమెల లోపల, వాటికి, వాటియొక్క, వాటిలో, వాటిలోపల)
अधिकरण कारक	-	उसमें, उसपर (వానియందు, ఆమెయందు, దానియందు వానిలో, ఆమెలో, దానిలో)
		उनमें, उनपर (వారియందు, ఆమెలయందు, వాటియందు వారిలో, ఆమెలలో, వాటిలో)

4. पुरुष वाचक (अन्यपुरुष) निश्चयवाचक - यह
పురుష వాచకము (ప్రథమ పురుష)
నిశ్చయ వాచకము - ఇది, వీడు, ఈమె

कर्ता कारक	-	यह, इसने (ఇది, వీడు, ఈమె)
		ये = (ఇవి, వీరు, ఈమెలు)
कर्म कारक	-	इसे, इसको (దీనిని, వీనిని, ఈమెని)
		इन्हें, इनको (వీటిని, వీరిని, ఈమెలని)
करण कारक	-	इससे (దీనిచేత, దీనితో, వీనిచేత, వీనితో, ఈమెచేత, ఈమెతో)
		इनसे (వీటిచేత, వీటితో, వీరిచేత, వీరితో, ఈమెలచేత, ఈమెలతో)
सप्रदान कारक	-	इसको, इसे (దీనికొరకు, ఇతని కొరకు, ఇతనికై, ఈమెకొరకు, ఈమెకై, దీనికై)
इनको, इन्हें	-	(వీరికొరకు, వీరికై, ఈమెల కొరకు, ఈమెలకై, వీటికొరకు, వీటికై)
अपादान कारक	-	इससे, इसको (వీనివలన, వీనికంటె, వీనినుండి, ఈమెవలన, ఈమెకంటే, ఈమెనుండి, దీనివలన, దీనికంటె, ధీనినుండి)

इनसे, इनको - (వీరివలన, వీరికంటె, వీరినుండి, ఈమెలవలన, ఈమెలకంటే, ఈమెలనుండి; వీటివలన, వీటికం టే, వీటినుండి)

सबध कारक - **इसका, इसके, इसकी** (వీనికి, వీనియొక్క, వీనిలో; ఈమెకి, ఈమెయొక్క. ఈమెలో; దీనియొక్క, దీనికి, దీనిలో)

इनका, इनके, इनकी (వీరికి, వీరియొక్క, వీరిలో: ఈమెలకి, ఈమెలయొక్క, ఈమెలలో: వీటికి, వీటియొక్క, వీటిలో).

अधिकरण कारक - **इसमें, इसपर** (వీనియందు, వీనిమీద, ఈమె యందు, ఈమెమీద, దీనియందు, దీనిమీద)

अधिकरण कारक - इन में, इनपर (వీరియందు, వీరిమీద, ఈమెలయందు, ఈమెలమీద, వీటియందు, వీటిమీద)

5. पुरुष वाचक (अन्यपुरुष) निश्चयवाचक - आप
పురుష వాచకము (ప్రథమ పురుష) నిశ్చయవాచకము - తమరు

कर्ता - आप, आपने (తమరు)

कर्म - आप को (తమని, తమకు, తమలో, తమనిగూర్చి, తమనుగురించి)

करण - आपसे (తమచేత, తమచే, తమతో, తమతోడ)

संप्रदान - आपसे, आपको (తమకొరకు, తమకై)

अपादान - आप से (తమవలన, తమకంటే,తమనుండి)

संबंध - आपका, आपके, आपकी (తమకి, తమకు, తమయొక్క తమలో, తమలోపల)

अधिकरण - आपमें, आप पर (తమయందు, తమమీద)

ऊपर के लिखे हुए शब्दों के बहुवचन के पिछे लोग लगाकर भी बोलते हैं।

(పైన వ్రాసిన శబ్దముల బహువచనముల తరువాత మీరందరు, తమరందరు, మేమందరము, మనమందరము, వీరందరు, వారందరు అని కూడా వ్రాయవచ్చు)

6. निजवाचक सर्वनाम - आप

(నిజవాచక సర్వనామము - తన (స్వంతముగా)

कर्ता - आप (తన స్వంతముగా)
कर्म - अपने को (తనని,తనను, తననుగురించి)
करण - अपने से (తనచేత, తనతో)
संप्रदान - अपने को (తనకొరకు, తనకై)
अपादान - अपना, अपने, अपनी (తనవలన, తనకంటే, తననుండి)
संबंध - अपना, अपने, अपनी (తనకి, తనకు,తనయొక్క, తనలో, తనలోపల)
अधिकरण - अपने में, अपने पर (తనయందు, తనమీద)

7. अनिश्चयवाचक सर्नाम - कोई

(అనిశ్చయవాచక సర్వనామము - ఎవరో, ఎవతో, ఏదో)

कर्ता - कोई, किसीने (ఎవరో,ఎవడో, ఎవతో, ఏదో)
कर्म - किसी को (ఎవనినో, ఎవరినో, ఎవని గురించియో, ఎవరిని గురించియో)
करण - किसी से (ఎవరి చేతనో, ఎవని చేతనో, ఎవని గురించియో)
संप्रदान - किसी को (ఎవని కొరకో, ఎవరి కొరకో, దేని కొరకో)
अपादान - किसी से (ఎవని వలననో, ఎవని నుండియో, ఎవరి నుండియో, ఎవరి వలననో)
संबंध - किसी का, किसी के, किसी की (ఎవని యొక్కయో, ఎవనిలోనో)
अधिकरण - किसी में, किसी पर (ఎవని యందో, ఎవరిమీదో)

8. प्रश्नवाचक सर्वनाम - कौन

(ప్రశ్నను తెలుపు సర్వనామము - ఎవరు, ఎవతె, ఏది)

कर्ता - कौन, किसने (ఎవరు, ఎవతె, ఏది?)
कर्म - किसको, किसे (ఎవరిని, ఎవరిని గురించి, ఎవతెను, ఎవతెను గురించి)
करण - किससे, किनसे, किसको (ఎవనిచేత, ఎవరిచేత, ఎవనితో, ఎవనితోడ)
संप्रदान - किसको, किसे (ఎవని కొరకు, ఎవనికై, ఎవతె కొరకు, దేని కొరకు?)

किनको - किन्हें (ఎవరి కొరకు, ఎవరికై, ఎవర్తెల కొరకు, వేటి కొరకు)

अपादान - किससे, किसे (ఎవని వలన, ఎవని కంటె, ఎవని నుండి, ఎవతె వలన, ఎవతెకంటే, ఎవతెనుండి, దేని వలన, దేనికంటే, దేనినుండి)

किनसे (ఎవరి వలన, ఎవరికంటే, ఎవరినుండి; ఎవర్తెల వలన, ఎవర్తెలకంటె, ఎవర్తెలనుండి, వేటి వలన, వేటినుండి, వేటికంటే)

संबंध - किसका, किसके, किसकी (ఎవనికి, ఎవనియొక్క, ఎవనిలో)

किनका, किनके, किनकी (ఎవరికి, ఎవరి యొక్క, ఎవరిలో)

अधिकरण - किसमें, किस पर (ఎవరియందు, ఎవరిమీద)

ఇలా సర్వనామా లెన్నోరకాలున్నాయి. చాలా తక్కువ రూపాలు చూపడము జరిగింది. వీటి యాధారంతో అనుభవము మీద మాత్రమే చాలా ఎక్కువ తెలిసికొను టకు వీలుంటుంది.

III विशेषण (విశేషణములు)

इसकी परिभाषा, दोनों भाषाओं में बराबर है। मगर हिंदी मे संज्ञा के लिग, वचन के अनुसार विशेषण बदलता है, तेलुगु में नहीं बदलता।

(నామవాచకము యొక్క ప్రత్యేకతను తెలుపు శబ్దములను విశేషణము లనుట రెండు భాషలలో సమానమే. అయితే, హిందీలో విశేషణాలు, నామవాచకముల లింగ, వచనములను బట్టి మారుతూ ఉంటాయి, తెలుగులో ఆ మార్పు వుండదు.)

गुण वाचक विशेषण

(గుణమును తెలుపు విశేషణములు)

1. अच्छा लडका (పుం.ఏ) - మంచి పిల్లవాడు. (బాలుడు). (పుం.ఏ)
1. अच्छी लडकी (స్త్రీ.ఏ) - మంచి పిల్ల (బాలిక). (స్త్రీ.ఏ)
2. अच्छे लडके (పుం.బ) - మంచి పిల్లవాండ్రు (బాలకులు) (పుం.బ)
2. अच्छी लडकियाँ స్త్రీ.బ) - మంచి బాలికలు (స్త్రీ.బ).
3. अच्छे सामान (పుం.బ) - మంచి సామానులు. (నపుం.బ)
3. अच्छी चिडियाँ (స్త్రీ.బ) - మంచి పక్షులు (నపుం.బ)

परिमाण वाचक विशेषण

(తూకములను, కొలతలను తెలుపు విశేషణములు)

1. सेर भर आटा - సేరెడు పిండి.
2. थोडा दूध - కొంచెము పాలు.
3. पेट भर खाना - పొట్టెడు తిండి.

निश्चित संख्यावाचक विशेषण

(అనుమానము లేకుండా సంఖ్యలద్వారా చూపు విశేషణము)

1. चार गज - నాలుగు గజములు
2. पाँच दिन - ఐదు రోజులు

अनिश्चित संख्यावाचक विशेषण

(నిశ్చయము తెలియని సంఖ్యలను చూపు విశేషణములు)

1. बहुत लोग - చాలామంది ప్రజలు.
2. कम बालक - తక్కువమంది బాలకులు
3. कुछ आम - కొన్ని మామిడిపండ్లు

(అ) क्रिया बोधक संख्या वाचक विशेषण (పనిని తెలుపునది)

दुसरा घोडा - రెండవ గుఱ్ఱము

(ఆ) गुण बोधक विशेषण (రెట్టింపును తెలుపునది)

दुगुना दाम - రెట్టింపు ధర

(ఇ) संकेत बोधक विशेषण (సూచించు విశేషణము)

वह लडका - ఆ పిల్లవాడు (బాలుడు)

यह लडकी - ఈ పిల్ల (బాలిక)

वे लोग - ఆ ప్రజలు

ये लोग - ఈ ప్రజలు

(ఈ) विभाग वाचक विशेषण (విభజించు విశేషణము)

प्रत्येक लडका - ప్రతిఒక్క పిల్లవాడు (బాలుడు)

प्रत्येक लडकी - ప్రతిఒక పిల్ల (బాలిక)

क्रिया (క్రియ)

हिंदी और तेलुगु की धातुओ, सामान्य क्रियाओं में फरक है। हिंदी में ज्यादातर धातुएँ हलंत (क् = క్) और आकारांत (चल + ना = चलना) होते हैं, बहुत कम धातुएँ ईकारांत (पी = త్రాగు), (छू=త్రాకు), ओकारांत, उकारांत, (सो = నిద్రించు) होते हैं। तेलुगु की बहुत - सी धातुएँ उकारांत ही होते हैं। जैसे -

(హిందీలో ఎక్కువగా ధాతువులు హలంతాల్లుగా (క్) (బాలక్), ఆకారాంతాలుగా వుంటాయి. చాలా తక్కువ ధాతువులు ఈకారాంత, ఉకారాంత, ఓకారాంతము లుంటాయి. తెలుగులోని చాలా ధాతువులు ఉకారాంతములుగానే వుంటాయి. ఉదా -)

हिंदी धातुएँ	తెలుగు ధాతువులు
चल (చల్)	నడచు
जा (జా)	వెళ్ళు
पी (పీ)	త్రాగు
छू (ఛూ)	త్రాకు
सो (సో)	నిద్రించు
पढ (పఢ్)	చదువు

क्रिया का सामान्य रुप - (క్రియ యొక్క మామూలు రూపం)

हिंदी		తెలుగు
चल + ना (చల్+నా) चलना	=	నడచు+ ట= నడచుట
जा + ना (జా+నా) जाना	=	వెళ్ళు+ట = వెళ్ళుట
पी + ना (పీ+నా) पीना	=	త్రాగు+ట = త్రాగుట
छू + ना (ఛూ+నా) छूना	=	త్రాకు +ట = త్రాకుట
सो + ना (సో+నా) सोना	=	నిద్రించు + ట = నిద్రించుట

वर्तमान काल कृदंत रूप - (వర్తమాన కాల వృదంత రూపం)

चल + ता (చల్+తా) चलता	=	నడచు + చు = నడచుచు
जा + ता (జా+తా) जाता	=	వెళ్ళు + చు = వెళ్ళుచు

पी + ता (పి+తా) पीता = త్రాగు + చు = త్రాగుచు

छू + ता (ఛూ+తా) छूता = త్రాకు + చు = త్రాకుచు

सो + ता (సో+తా) सोता = నిద్రించు + చు = నిద్రించుచు

प्रेरणार्थक क्रिया (ప్రేరణార్థక క్రియ)

चला + ना = चलाना (చలానా) - నడిపించు+ట = నడిపించుట

चला + ता = चलाता (చలాతా) - నడిపించు +చు = నడిపించుచు.

पूर्वकालिक क्रिया (పూర్వకాలిక క్రియ)

1. चलकर + जाना (చల్‌కర్ + జానా) चलकर जाना (हिंदी)

నడచి + వెళ్ళుట (తెలుగు)

पीकर + सोना (పీకర్ + సోనా) पीकर सोना– (हिंदी)

త్రాగి + నిద్రించుట (తెలుగు)

ఇప్పుడు కాలములు గురించి తెలిసికొన బోవుటకు ముందే కొన్ని చిక్కయిన విషయాలు ముందుగా తెలిసికొనియున్న కాలములు తేలికగా అర్థమవుతాయి. అవి -

(1) ముందు హిందీలోనున్న లింగముల విషయము చెప్తాను. ఇందులో నపుంసక లింగము లేనందున అప్రాణివాచక శబ్దాల లింగములను తెలిసికొనడము యిబ్బందిగా వుంటున్నది. ఈ యిబ్బందుల నెదుర్కొనడానికి కొద్ది విషయాలు గుర్తించాలి.

హిందీలో అప్రాణి వాచక శబ్దాలెన్నో వున్నాయి. అవి అకారాంతాలు, ఇకారాంతాలు, ఈకారాంతాలు, ఉకారాంతాలు మొదలైనవి. వాటిలోనున్న శబ్దాలు ఇకారాలంతాలయితే, స్త్రీలింగములని, మిగిలిన అకారాంత, ఉకారాంతము మొదలైన శబ్దాలన్నీ పుంలింగములని అనుకుంటే, ఈ లింగపు చిక్కు చాలావరకు తొలగిపోతుంది. ఇంకా సమస్య మిగిలియుంటే, అది యనుభవము మీద చక్కబడుతుంది.

(2) 'ने' ప్రత్యయము సంగతి. ఇది భూతకాలములో మాత్రమే వస్తుంది. వాటిల్లో కూడా అపూర్ణ, తాత్కాలిక అపూర్ణ భూతములకు రాదు. సామాన్య, ఆసన్న, పూర్ణ, సందిగ్ధ, హేతుహేతు మద్భూత కాలము లప్పుడే వస్తుంది. అయితే ఇలా రావడము వెనుక ఇంకా కొన్ని నియమాలున్నాయి.

(1) 'ने' ప్రత్యయము వాక్యములోని క్రియ సకర్మక క్రియ అయితేనే వస్తుంది.

(2) ఈ సకర్మక, అకర్మక క్రియలెలా తెలుస్తాయంటే, హిందీలో ఒక నియమము పెట్టారు. పై 5 భూతకాలములలో వచ్చు క్రియలు హిందీలోనయితే. किसको (దేనిని, ఎవరిని),

తెలుగులోనయితే దేనిని. ఎవరిని అను ప్రశ్నలు ఆ క్రియలకు వేసినప్పుడు సమాధానము వస్తే సకర్మక క్రియ, రాకపోతే అకర్మక క్రియ. దీనికి రెండు ఉదాహరణలిస్తాను -

(అ) **राम ने खाना खाया** = రాముడు అన్నము తినెను.

ఇప్పుడు మనము హిందీలో ప్రశ్నించినపుడు. **खाया** అనే క్రియను **किसको** అని ప్రశ్నించుతాము. జవాబు వస్తుంది.- **खाना** అని. అలాగే తెలుగులో దేనిని తినెను? అని ప్రశ్న వేస్తే, అన్నము అని జవాబు వస్తుంది. అపుడది సకర్మక క్రియగాన 'ने' ప్రత్యయము రావాలి అని గుర్తుంచుకోవాలి.

(ఆ) ఇంకొక సమస్య వుంది. కర్తకు 'ने' ప్రత్యయము వచ్చినపుడు కర్మ ఏ లింగములో, ఏ వచనములో ఉంటే క్రియ ఆ లింగ, వచనములకు మారిపోతుంది.

ఉదా :- **मैने एक फल खाया** = నేను ఒక పండును తిన్నాను.

मैने दो फल खाये = నేను రెండు పండ్లు తిన్నాను.

मैने एक किताब पढी = నేను ఒక పుస్తకము చదివాను.

मैने दो किताबें पढी = నేను రెండు పుస్తకాలు చదివాను.

ఈ నాలుగు వాక్యములలోనున్న కర్త ఏకవచనమే. అయినా 'నే' ప్రత్యయము వచ్చినందున కర్తను వదలి క్రియ, కర్మను బట్టి మారిపోయింది.

(ఇ) ఇక మూడవ సమస్య చిన్నది. కర్తకు 'ने' ప్రత్యయము వచ్చినప్పుడు కర్మకు 'को' ప్రత్యయము చేర్చితే క్రియ ఎప్పుడూ ప్రథమపురుష, పుంలింగ ఏకవచనములో వుంటుంది. ఎలాగంటే -

मैनें एक फल को खाया = నేను ఒక పండును తిన్నాను.

मैने दो फलो को खाया = నేను రెండు పండ్లను తిన్నాను.

मैने एक किताब को पढा = నేను ఒక పుస్తకమును చదివాను.

मैने दो किताबों को पढा = నేను రెండు పుస్తకములను చదివాను.

పై వాక్యములలో కర్మ ప్రక్కన **को** (కో) ప్రత్యయము చేరగానే, నియమ ప్రకారము కర్మను బట్టి మారవల్సిన క్రియ, మారకుండా పుంలింగ, ఏకవచనము ప్రథమ పురుషలో వుండిపోయింది.

(ఈ) ఇక అకర్మక క్రియ సంగతి. ఈ అకర్మక క్రియలకు కూడా ఎవరిని, దేనిని అని తెలుగులో, **किसको** అని హింధీలో ప్రశ్నలు వేసినప్పుడు జవాబు వస్తే 'ने' ప్రత్య యము కర్తకు వస్తుంది. లేకపోతే రాదు. ఈ క్రియలకు ఆ ప్రశ్నలు వేసినపుడు జవాబు రానేరాదు. ఎలాగంటే -

राम मेज पर बैठा = రాముడు మేజా బల్లమీద కూర్చున్నాడు.

राम काट पर सोया = రాముడు మంచము మీద నిద్రించాడు.

ఇక్కడ बैठा (కూర్చొనెను), सोया (నిద్రించెను) అను భూతకాలిక క్రియలు రెండు వచ్చాయి. వాటిని ప్రశ్నించి జవాబు పొందాలి అంటే ఎవరిని కూర్చొ న్నావు? దేనిని కూర్చున్నావు? ఎవరిని నిద్రించావు? దేనిని నిద్రించావు? అది తెలుగు లోను, किसको सोया, किसको बैठा అని పై మాదిరిగానే ప్రశ్నించితే జవాబులు రావు. అలా జవాబులు రావడానికి వీలులేని క్రియలన్నీ అకర్మక క్రియలు.

ఇక్కడ ఒక్క విషయము గుర్తుంచుకోవాలి. పూర్ణ వాక్యమయినపుడు, అది సకర్మక క్రియ అయినా, అకర్మక క్రియ అయినా కర్త, కర్మ, క్రియలుంటాయి. అయితే అక్కడి క్రియలను ఎపుడు కూర్చున్నావు? ఎందుకు నిద్రించావు? ఎలా కూర్చున్నావు? ఎలా నిద్రించావు?, లాంటి ప్రశ్నలు మన యిష్టము వచ్చినట్లు వేస్తే, ఏదో యొక జవాబు రానే వస్తుంది. ఇక్కడ 'ने' ప్రత్యయము రావడమా, రాకపోవడమా' అనునది తెలిసికోవాలంటే హిందీ క్రియకు, హిందీ లోనయితే, 'किसको' అనియు, తెలుగు క్రియకు, ఎవరిని, దేనిని అని మాత్రమే ప్రశ్నించి జవాబు వచ్చేది, రానిది తెలిసికొని 'ने' ప్రత్యయమును నిర్ణయించాలి.

నేను 'ने' ప్రత్యయమును గురించి కొన్ని నియమాలు క్లుప్తంగా చెప్పాను. ముందు భూతకాలమును చూడబోతున్నాము. అపుడు 'ने' ప్రత్యయమును గురించి కొంతవరకయినా వినబుద్ధి, చదువబుద్ధి వేస్తుందనుకుంటాను. ఈ 'ने' ప్రత్యయము భూతకాలములో తప్ప మరే కాలములలోను రాదు. క్రింద కొన్ని అకర్మక, సకర్మక క్రియలిస్తున్నాను.

సకర్మక క్రియలు			అకర్మక క్రియలు		
लेना	=	తీసికొనుట	आना	=	వచ్చుట
पीना	=	త్రాగుట	जाना	=	వెళ్ళుట.
खाना	=	తినుట	लाना	=	తెచ్చుట
देना	=	ఇచ్చుట	सोना	=	నిద్రుంచుట
गाना	=	పాడుట	पाना	=	పొందుట
उडना	=	ఎగురుట	खेना	=	నావను తెడ్డువేసి నడపుట
गिरना	=	పడుట	खोना	=	పోగోట్టుకొనుట
उठना	=	లేచుట	छूना	=	త్రాకుట
जलना	=	మండుట	मरना	=	చచ్చుట
दौडना	=	పరుగెత్తుట	बिगडना	=	చెడిపోవుట
कटना	=	తెగుట	फटना	=	పగిలిపోవుట

छूटना	=	వదలిపోవుట	खुलना	=	తెరచుకొనుట
जागना	=	మేల్కొనుట	खेलना	=	ఆడుట
जीना	=	బ్రతుకుట	टूटना	=	విరుగుట
डूबना	=	మునుగుట	रोना	=	నాటుట
निकलना	=	వెడలిపోవుట	करना	=	చేయుట
पहुँचना	=	చేరుట	सीखना	=	నేర్చుకొనుట
बिकना	=	అమ్ముడుబోవుట	पढना	=	చదువుట
रुकना	=	ఆగుట	लिखना	=	వ్రాయుట
रोना	=	ఏడ్చుట	समझना	=	తెలుసుకొనుట
लटकना	=	వ్రేలాడుట	सुनना	=	వినుట
लुटना	=	దోపిడీపడుట	सीना	=	కుట్టుట
लेटना	=	పండుకొనుట	कहना	=	చెప్పుట
रहना	=	ఉండుట	फोडना	=	పగులగొట్టుట
हँसना	=	నవ్వుట			

I. काल (కాలములు)

हिंदी और तेलुगु भाषाओं के काल और प्रयोग बराबर हैं। मगर हिंदी के कुछ भूतकालों में 'ने' प्रत्यय आने से क्रिया कर्म के लिंग, वचन के अवुसार बदलती हैं। ईसके साथ साथ हिंदी में कर्ता के साथ 'ने' प्रत्यय आकर कर्म के साथ 'को' प्रत्यय जुडे तो क्रिया हमेशा पुंलिंग, एक वचन, प्रथम पुरुष में रहती है। तेलुगु में ऐसी कोई स्थिति नहीं है। अतः तेलुगु की क्रिया हमेशा कर्ता के लिंग, वचन के अनुसार ही बदलती है। जैसें -

मैंने खाना खाया - నేను అన్నము తిన్నాను.

मैंने दो फल खाये - నేను రెండు పండ్లు తిన్నాను.

मैंने किताब पढी - నేను ఒక పుస్తకము చదివాను.

मैंने दो किताबो को पढा - నేను రెండు పుస్తకాలను చదివాను.

పై వాక్యములలో మొదటి వాక్యములో खाना (ఖానా) అను కర్మ పుంలింగ

ఏకవచనములో వున్నది గాన క్రియ పుంలింగ ఏక వచనములో వున్నది. రెండవ వాక్యములో రెండు పండ్లను కర్మ బహువచనములోనున్నదిగాన క్రియ, బహువచనములోనికి మారిపోయింది. మూడవ వాక్యములో **एक किताब** (ఒక పుస్తకము) అని వుండడమేగాక, ఆ కర్మ స్త్రీలింగమయినందున క్రియ స్త్రీలింగ ఏకవచనముగా మారినది. నాలుగవ వాక్యములో **दो किताबें** అని రెండు పుస్తకములు అను బహువచనము స్త్రీలింగ కర్మ అయినప్పుడు క్రియ **पढी** అని చుక్కతో వుండవలసినది; దానికి **'को'** విభక్తి చేరినందున నియమ ప్రకారము ప్రథమపురుష, ఏకవచన, పుంలింగ క్రియగా మారిపోయినది.

క్రియల ఏ రూపముల ద్వారా, అవి వాటంతటవి అవడమో లేక ఇతరుల ద్వారా చేయబడడమో జరిగినప్పుడు, ఆ జరుగుటను కాలములు (Tenses) అని అంటారు.

सामान्य वर्तमान काल

(సామాన్య వర్తమాన కాలము)

वह पढता है	=	వాడు, అతను చదువుచున్నాడు.
वह पढती है	=	ఆమె, అది చదువుచున్నది.
मैं पढता हूँ	=	నేను చదువుచున్నాను. (పుం)
मैं पढती हूँ	=	నేను చదువుచున్నాను. (స్త్రీ.లిం)
हम पढते हैं	=	మేము చదవుచున్నాము (పుం)
हम पढती हैं	=	మేము చదువుచున్నాము. (స్త్రీ.లిం)
वे, ये पढते हैं	=	వారు, వీరు చదువుచున్నారు (పుం)
वे, ये पढती हैं	=	వారు, వీరు చదువుచున్నారు (స్త్రీ.లిం)
तू पढता है	=	నీవు చదువుచున్నావు (పుం.లిం)
तू पढती है	=	నీవు చదువుచున్నావు (స్త్రీ.లిం)
तुम पढते हो	=	మీరు (గౌరవము) చదువుచున్నారు (పుం)
तुम पढती हो	=	మీరు (గౌరవము) చదువుచున్నారు (స్త్రీ.లిం)
आप पढते हैं	=	తమరు చదువుచున్నారు. (పుం)
आप पढती हैं	=	తమరు చదువుచున్నారు. (స్త్రీ.లిం)

तात्कालिक वर्तमान काल (తాత్కాలిక వర్తమాన కాలము)

मैं पढ रहा हूँ = నేను చదువుచూ ఉన్నాను. (పు)

मैं पढ रही हूँ = నేను చదువుచూ ఉన్నాను. (స్త్రీ)

(మిగతా వాక్యాలన్నీ పై వర్తమాన కాలములో నున్నట్లుగానే पढता అనుచోట पढ रहा, पढ रही అని మార్చితే సరిపోతుంది.

संदिग्ध वर्तमान काल (సందిగ్ధ వర్తమాన కాలము)

वह पढता होगा = వాడు లేక అతను చదువుచు వుండవచ్చు. (పుం)

मैं पढता हूँगा = నేను చదువుచు వుండవచ్చు. (పుం)

मैं पढती हूँगी = నేను చదువుచు వుండవచ్చు (స్త్రీ.లిం)

वह पढती होगी = ఆమె, చదువుచు వుండవచ్చు (స్త్రీ.లిం)

तुम पढते होगे = మీరు చదువుచు వుండవచ్చు (పుం.లిం)

तुम पढती होगी = మీరు చదువుచు వుండవచ్చు (స్త్రీ.లిం)

(మిగతా వాక్య నిర్మాణ మంతయు పైమాదిరిగానే)

हेतु हेतु मद्भूतकाल (హేతుహేతుమద్వర్తమానకాలము)

ఈ క్రియ ద్వారా కారణము పూర్తి అయితేనే తప్ప కార్యము పూర్తి కాదని తెలుస్తుంది - ఉదా.

यदि उसने पढा हो तो उसे रहने दो = అతను చదివితే ఉంచుము

यदि उसने पढी हो तो उसे रहने दो = ఆమె చదివితే ఉంచుము

(భూతకాలపు క్రియలు సకర్మకములయి, 'నే' ప్రత్యయములు వస్తే హిందీ వాక్యాలలో ఎక్కువగా మార్పులుండవు.)

भूतकाल (భూతకాలము)

भूतकाल के छः भेद हैं (1) सामान्यभूत (2) आसन्नभूत (3) पूर्णभूत (4) अपूर्णभूत (5) संदिग्धभूत (6) हेतुहेतुमद्भूत

1. **सामान्य भूत** – భూతకాలమును గురించి నిశ్చయము తెలియజేయని క్రియా రూపాలు సామాన్యభూతకాల క్రియ లనబడుతాయి. అలాంటి క్రియలున్న కాలాన్ని సామాన్య భూత కాల మంటారు. అకర్మక క్రియ నుపయోగించినప్పుడు ఈ కాలమునకు ఉదాహరణలు క్రింది విధముగా వుంటాయి -

मैं आया = నేను వచ్చితిని (పుం.లిం)

मैं आयी	=	నేను వచ్చితిని (స్త్రీ.లిం)
हम आये	=	మేము వచ్చితిమి (పుం.బ)
हम आयी	=	మేము వచ్చితిమి (స్త్రీ లిం.బ)
तू आया	=	నీవు వచ్చితివి (పుం.ఏక)
तू आयी	=	నీవు వచ్చితివి. (స్త్రీ.ఏక)
तुम आये	=	మీరు (గౌరవము) వచ్చితిరి (పుం.)
तुम आयी	=	మీరు వచ్చితిరి (స్త్రీ లింగము)
आप आये	=	తమరు వచ్చితిరి (గౌరవసూచక పుం.బ)
आप आयीं	=	తమరు వచ్చితిరి (గౌరవసూచక స్త్రీ లిం.బ)
वह आया	=	వాడు లేక అతను వచ్చెను. (పుం.ఏ)
वह आयी	=	ఆమె లేక అది వచ్చినది (స్త్రీ.ఏ)
वे आये	=	వారు వచ్చిరి (పుం.బ)
वे आयीं	=	వారు వచ్చిరి (స్త్రీ.బ)
यह आया	=	వీడు లేక ఇతను వచ్చెను (పుం.ఏ)
यह आयी	=	ఈమె లేక ఇది వచ్చెను (స్త్రీ.ఏ)
ये आये	=	వీరు వచ్చిరి (పుం.బహు)
ये आयी	=	వీరు (స్త్రీలు) వచ్చిరి (స్త్రీ.బ)

(ఇప్పుడు మరొక సకర్మక క్రియా వాక్యములో 'నే' ప్రత్యయము వచ్చుటెలాగో చూద్దాము).

मैंने खाना खाया	=	నేను అన్నము తిన్నాను. (పుం.ఏ)
मैंने खाना खाया	=	నేను (స్త్రీ) అన్నము తిన్నాను (స్త్రీ.ఏ)
हमने खाना खाया	=	మేము అన్నము తిన్నాము (పుం.బ)
हमने खाना खाया	=	మేము (స్త్రీలు) అన్నము తిన్నాము (స్త్రీ.బ)
तूने खाना खाया	=	నీవు అన్నము తిన్నావు. (పుం.ఏ)
तूने खाना खाया	=	నీవు అన్నము తిన్నావు (స్త్రీ.ఏ)
आपने खाना खाया	=	తమరు అన్నము తిన్నారు. (పుం.ఏ)
आपने खाना खाया	=	తమరు అన్నము తిన్నారు (స్త్రీ.ఏ)

वह+ने = उसने खाना खाया = అతను అన్నము తినెను.

वह+ने	=	उसने खाना खाया	= ఆమె అన్నము తినెను.
वे+ने	=	उन्होंने खाना खाया	= వారు (పురుషులు) అన్నము తినిరి.
वे+ने	=	उन्होंने खाना खाया	= వారు (స్త్రీలు) అన్నము తినిరి.
यह+ने	=	इसने खाना खाया	= ఇతను అన్నము తినెను.
यह+ने	=	इसने खाना खाया	= ఈమె అన్నము తినెను.
ये+ने	=	इन्होंने खाना खाया	= వీరు (పురుషులు) అన్నము తినిరి.
ये+ने	=	इन्होंने खाना खाया	= వీరు (స్త్రీలు) అన్నము తినిరి.

స్త్రీలింగపు కర్మ గలిగిన వాక్యరూపము

मै ने किताब पढी	=	నేను పుస్తకమును చదివితిని (పుం.ఏ)
मैं ने किताब पढी	=	నేను (స్త్రీ)పుస్తకమును చదివితిని (స్త్రీ.ఏ)
हम ने किताब पढी	=	మేము (పురుషులు) పుస్తకమును చదివితిమి.
हमने किताब पढी	=	మేము (స్త్రీలు) పుస్తకమును చదివితిమి.
तूने किताब पढी	=	నీవు (పురుషుడు) పుస్తకము చదివితివి.
तूने किताब पढी	=	నీవు (స్త్రీ) పుస్తకమును చదివితివి.
तुम ने किताब पढी	=	మీరు (పురుషులు) పుస్తకమును చదివితిరి.
तुम ने किताब पढी	=	మీరు (స్త్రీలు) పుస్తకమును చదివితిరి.
उसने किताब पढी	=	అతను పుస్తకమును చదివెను.
उसने किताब पढी	=	ఆమె పుస్తకమును చదివెను.
उन्होंने किताब पढी	=	వారు (పురుషులు) పుస్తకమును చదివిరి.
उन्होंने किताब पढी	=	వారు (స్త్రీలు) పుస్తకమును చదివిరి.
इसने किताब पढी	=	ఇతను పుస్తకమును చదివెను.
इसने किताब पढी	=	ఈమె పుస్తకమును చదివెను
इन्होंने किताब पढी	=	వీరు (పురుషులు) పుస్తకమును చదివిరి.
इन्होंने किताब पढी	=	వీరు (స్త్రీలు) పుస్తకమును చదివిరి.

ఇప్పుడు పుంలింగ బహువచన కర్మను ఉపయోగించిన వాక్యములను గమనించండి.

मैंने दो फल खाये	=	నేను రెండు పండ్లను తింటిని. (పుం)
मैंने दो फल खाये	=	నేను (స్త్రీ) రెండు పండ్లు తింటిని.

हमने दो फल खाये = మేము (పురుషులు) రెండు పండ్లు తింటిమి.
हमने दो फल खाये = మేము (స్త్రీలు) రెండు పండ్లు తింటిమి.
तूने दो फल खाये = నీవు (పురుషుడు) రెండు పండ్లు తింటివి.
तूने दो फल खाये = నీవు (స్త్రీ) రెండు పండ్లు తింటివి.
तुमने दो फल खाये = మీరు (పురుషులు) రెండు పండ్లు తింటిరి.
तुमने दो फल खाये = మీరు (స్త్రీలు) రెండు పండ్లు తింటిరి.
उसने दो फल खाये = అతను రెండు పండ్లు తినెను.
(శబ్దము మొదట శబ్దాంశములు చేరినప్పటి శబ్దాంశములను ఉపసర్గ లంటాము. ఈ యుపసర్గ శబ్దాంశములకు విడిగా అర్థములుండవు. అయితే, ఈ శబ్దాంశములు ఏ శబ్దమునకు ముందు వచ్చి చేరినా, ఆ యుపసర్గతో కూడిన శబ్దానికి ఒక ప్రత్యేకతయినా వస్తుంది, లేదా, దాని యర్థము పూర్తిగా మారిపోనయినా మారిపోతుంది. ఎలాగంటే, 'జయ' శబ్దమున కర్థము జయము, కాని ఆ 'జయ' శబ్దానికి ముందు శబ్దాంశమయిన యుపసర్గ 'పరా' ను కలిపినయెడల 'పరాజయము' అవుతుంది. ఈ 'పరాజయము'న కర్థము, ఓటమి. ఇది మూల

శబ్దమయిన 'జయము'నకు పూర్తి వ్యతిరేకము. ఇదే విధంగా 'బలము' యను శబ్దమునకు ముందు 'ప్ర' యుపసర్గ చేర్చితే 'ప్రబల' మవుతుంది. దీని యర్థము అధికబలము, కాని 'ప్ర' వున్న చోట 'నిర్' యుపసర్గను చేర్చిన యెడల. నిర్బల అవుతుంది. దీని యర్థము బలహీనుడు.)

हिंदी में उपसर्गयुक्त सभी शब्द अकसर संस्कृत के तत्सम् शब्द है। बाकी उपसर्ग अगर कही भी आये तो वे अकसर सस्कृत उपसर्गों के अपभ्रंश ही होते है। ठेठ (ఠేఠ్) हिंदी का तो एकाध्य ही उपसर्ग है। इसलिए पहले संस्कृत के उपसर्ग, अनेक अर्थ एवं उदाहरण देना वाजिब (उचित) हैं।

(अ) संस्कृत के उपसर्ग (సంస్కృత ఉపసర్గలు)

अति = अधिक (అతి), ऊपर - अतिदीन, अतिरिक्त।

अधि = ऊपर (పైన), श्रेष्ठ (శ్రేష్ఠమైన) - अधिकार, अध्यक्ष, अधिपति।

अनु = पीछे (వెనుక), समान (సమానము) - अनुज, अनुचर, अनुरूप।

अप = बुरा (చెడ్డ), विरुद्द (వ్యతిరేకమైన) - अपमान, अपकर्ष, अपशब्द।

अभि = ओर (వైపు), सामने (ఎదుట), इच्छा (కోరిక) - अभिमुख, अभ्यागत, अभिप्राय।

अव = नीचे (తక్కువ), हीन (హీనమైన) - अवगुण, अवतार, अवनति।

आ = तक (వరకు), समेत (కూడిన), उलटा (విరుద్ధముగా) -आजीवन, आकर्षण, आगमन।

उत् = ऊपर (పైన), श्रेष्ठ (ఉత్తమము) - उत्पत्ति, उत्कर्ष, उत्तम् (किंतु, उतक्रांति (ఉత్క్రాంతి) का. अर्थ मृत्यु है (ఉత్క్రాంతి అంటే మరణమని యర్థము).

उप = समीप, गौण (అప్రధానము) - उपकूल, उपवन, उपनाम, उवमंत्री।

दुस (దుస్)= दुर (దుర్), बुरा (చెడు), कठिन (కఠినము) - दुराचार, दुर्ग, दुस्तर, दुष्कर।

नि = नीचे (క్రింద), बहुत (ఎక్కువ) - निपात, निरोघ, निधान।

निस, निर = निषेध - निश्चय, निरपराध, निर्गुण, निर्बल।

परि = आस पास (దగ్గరలో), सब तरफ (అన్నిచోట్ల), पूर्ण (పూర్తిగా)- परिजन, परिक्रमा, पारितोष।

परा = पीछे, उलट (వ్యతిరేకముగా) पराजय, पराभव।

प्र (ప్ర) = अधिक, ऊपर - प्रचार, प्रबल, प्रभाव (ప్రభావ్).

प्रति (ప్రతి) – विरुद्ध, सामने, हर एक – प्रतिकूल, प्रत्यक्ष, प्रतिदिन।
वि = भिन्न, विशेष – विदेश, विख्यात्, विज्ञान।
सम् = (మంచి, తో, పూర్తి) – संस्कार, संगम, संतोष, सम्मान।
सु = अच्छा (మంచి), सहज (మామూలు) – सुपुत्र, सुकर्म, सुगम।

कभी कभी एक ही शब्द (శబ్దు) के साथ दो – तीन उपसर्ग आते है। जैसे – निराकरण (निर+आ+करण), समालोचना (सम्+आ+लोचना), प्रत्युपकार (प्रति+उप+कार)।

(అప్పుడప్పుడు ఒకే శబ్దముతో రెండు మూడు ఉపసర్గలు కూడా వస్తుంటాయి. ఎలాగంటే – నిరాకరణము (నిర్ + ఆ + కరణము), సమాలోచనము (సమ్ + ఆ + లోచనము), ప్రత్యుపకారము (ప్రతి + ఉప + కారము)

इनके अतिरिक्त संस्कृत के कुछ विशेषण और अव्यय भी उपसर्गों की तरह प्रयुक्त होते है। जैसे –

(ఇంతేకాక, సంస్కృతములోని కొన్ని విశేషణములు , అవ్యయములు కూడా ఉపసర్గల్లాగా ప్రయోగించబడుతుంటాయి. ఎలాగంటే -)

अ = अभाव (లోటు), निषेध (వ్యతిరేకము) – अधर्म, अज्ञान, अनीति।
अधम् = नीचे (క్రింద, తక్కువ) – अधः पतन्, अधोगति।
अन्दर = भीतर (లోపల) – अंतःपुर, अंतःकरण, अन्तर्गत।
कु (का) = बुरा (చెడ్డ) – कुकर्म, कुपुत्र, का पुरुष।
न = अभाव (లోటు) – नास्तिक, नपुंसक।
पुरः = सामने (ఎదురుగా) – पुरोहित, पुरस्कार, पुरश्चरण।
पुरा = पहले (మొదటి, వెనుక) – पुरातन, पुरातत्व, पुरावृत।
पुनर् = फिर (మరల) – पुनर्जन्म, पुनरुक्ति, पुनर्विवाह।
बहिस, बहिर = बाहर (బయట) – बहिष्कार, बहिद्वार, बहिर्गमन।
स = सहित (సహితంగా, తో) – सजीव, सफल, सगोत्र।
सत् – अच्छा (మంచి) सज्जन, सत्पात्र।
सह = साथ (తో, తోటి) – सहचर, सहोदर, सहपाठी।

(आ) हिंदी के उपसर्ग (హిందీ ఉపసర్గలు)

अ, अन् = अभाव (లోటు) – अजान, अचेत्, अबेर (ఆలస్యము), अनमोल, अनगित।

अध (సం: అర్థ) - आधा - अधकचरा (చతురుడుకాని), अधपका (సగము పండిన).
औ (स अव) - हीन, नीच (తక్కువ) - औगुण, औतर (దోషము, క్రిందిస్థితి).
उन् (स ऊन्) - कम, थोडा (తక్కువ) - उन्नीस, उनसठ।
दु (सं दुर) = बुरा = दुर्बल (బలహీనమైన).
दु (सं द्वि) - दो - दुधारी, दुमहा, दुगुना।
नि (सं निर) - रहित् (లేని) - निकम्मां, निडर।
भर = पूर्णता (పూర్తి) - भरपेट, भरपूर, भरसक (శక్తికొలది).
सु, स = अच्छा (మంచి) - सुडौल (సుందరమైన, మంచి ఆకారముగల), सुजान (సజ్జనుడైన), सपूत।
कु, क = बुरा (చెడ్డ) - कुचाली (చెడునడత), कठोर, कपूत।

(इ) उर्दू के उपसर्ग (ఉర్దూ ఉపసర్గలు)

कम = थोडा - कमजोर, कमसमझ, कमदाम।
खुश = अच्छा (అచ్ఛా) - खुश किस्मत, खुशबू (సువాసన) ।
दर = में - दरअसल, दरहकीकत।
ना = अभाव (తక్కువ) - नापसंद, नालायक।
बद = बुरा (చెడు) बदबू (చెడువాసన) , बदस्तूर (చెడుపద్ధతి), बदनाम (చెడ్డపేరు).
ब = ओर, में , अनुसार - बदस्तूर (మామూలు ప్రకారము), बनाम (పేరు, పేరుతో).
बा = अनुसार, सहित - बाजाब्ता (సరిగ్గా), बातमीज (వినయ వివేకములతో) , बाकायदा (నియమంగా).
बिला = बिना - बिला कसूर (దోషములేని), बिलाशक (సందేహము లేకుండా).
बे = बिना - बेचारा (దిక్కులేని), बेईमान (నమ్మదగని), बेरहम (దయలేని), बेचैन (వ్యాకులపడు), बेजोड (సాటిలేని).
ला = बिना - लाचार (విధిలేని), लावारिस (వారసులులేని).
सर = मुख्य - सरदार (ముఖ్యుడు, నాయకుడు), सरपंच.
हम = साथी, बराबर - 'हमदर्द (సహానుభూతిని చూపు), हमउम्र (హమ్ఉమ్ర) సమవయస్కుడు.
हर = प्रति - हर एक, हर रोज, हर घडी।

1. प्रत्यय (ప్రత్యయము - Suffix)

प्रत्यय शब्द के अन्त मे आते हैं। मुख्य प्रत्यय दो है - कृत प्रंत्यय एवं तद्दित प्रत्यय।

धातुओं के अन्त में, क्रिया को छोडकर, अन्य शब्द लगने से कृत प्रत्यय होते है। वे शब्द कृत प्रत्यय लगाने से बन जाते हैं। इस कृतप्रत्यय को ही कृदन्त कहते हैं। जैसे - करना + वाला = करनेवाला।

(ప్రత్యయములు శబ్దానికి చివర వస్తాయి. ముఖ్యప్రత్యయములు రెండు - కృత ప్రత్యయము, తద్ధిత ప్రత్యయము. ఉదా॥ కట్టెలు కొట్టు + వాడు = కట్టెలు కొట్టువాడు (लकडहारा), చేయు +వాడు = చేయువాడు (करनेवाला), తిను + వాడు (भात खानेवाला), మాట్లాడు + వాడు (बोलनेवाला), చదువువాడు (पढनेवाला), త్రాగువాడు (पियक्कड), దూకువాడు (कुदक्कड), తిరుగువాడు (घुमक्कड), తిండిపోతు (भाऊ), త్రాగుబోతు (पीऊ) మిడిసిపాటు పడువాడు (उडाईवाला), డబ్బుసంపాదించువాడు (कमाऊवाला), ఈతగాడు (तैराक), యోధుడైనవాడు (लडाका), దోపిడీగాడు (लुटेरा), ప్రియుడైనవాడు, యోధుడు (लडैता), తగాదాలకోరు (झगडालू), ఆటగాడు (खिलाडी), సోమరి (अडियल), క్రుళ్ళిన (सडियल), ఉయ్యాల (झूला), ఉరి (फाँसी), ముూత (ढक्कन) కత్తెర (कतरनी), బొమ్మ (खिलौना), కల్పితమైన మాట (गढंत), బట్టీపెట్టువాడు (रटंत), నడక (चाल), తగాదా (लडाई), కలయిక (मिलाप), పోలిక (मिलान), నవ్వు (हँसी), పలుకు (बोली), మ్రొక్కు (मनौती), చేత (करनी), పడుగు, బట్టనేత యందలి అడ్డనూలు (भरनी). ఇలా ఎన్నో కృదంత శబ్దాలున్నాయి.

2. तद्दित प्रत्यय

धातुओं को छोडकर बाकी लफजो के आखिर में प्रत्ययों के लगने से अलग लफज बन कर तद्दित प्रत्यय बनते है। जैसे- लकडहारा (కట్టెలు కొట్టువాడు).

तद्दित प्रत्यय बहुत-से हैं। लफजों में ये प्रत्यय मिल जाने पर, लफ्जों मे भी अकसर रूपाँतर हो जाता है -. जैसे- सोन+आर = सुनार (బంగారు పని చేయువాడు), लोटा + इया = लुटिया (చిన్న చెంబు), वर्ष + एक

= वार्षिक (ప్రతి సంవత్సరపు). तद्दित प्रत्ययों से खासकर तीन तरह के लफज बनते है।

(ధాతువులు కాకుండా, మిగిలిన శబ్దముల చివరన ప్రత్యయములు చేరిన యెడల, ఇతరమైన శబ్దముగా ఏర్పడినప్పుడు తద్ధిత ప్రత్యయమనబడుతుంది. క్రియలతో సంబంధముండిన ప్రత్యయములను కృదంతములన్నాము. -ఎలాగంటే కట్టెలు కొట్టువాడు (लकडहारा)

తద్ధిత ప్రత్యయములు లెక్కకు మించి వున్నవి. శబ్దాలకు ఈ తద్ధిత ప్రత్యయములు కలిసినప్పుడు, శబ్దాలలో కూడా తరచుగా మార్పులు వస్తాయి. ఎలాగంటే-

సోనా+అర్= సునార్ (కంసాలి), లోటా+ఇయా= లుటియా (చిన్నచెంబు), వర్ష+ఏక్ = వార్షిక్ (ప్రతి సంవత్సరపు).

తద్ధిత ప్రత్యయములు ముఖ్యముగా మూడు రకాలున్నాయి. వాటి ద్వారానే ప్రత్యేక శబ్దాలేర్పడుతాయి.)

1. संज्ञाओ में प्रत्यय जोडने से विशेषण बनते हैं - ఉదా॥ भूख + आ = भूखा (ఆకలిగొన్నవాడు), पंजाब + ई = पंजाबी (పంజాబువారు), मास + एक = मासिक (నెలసరి), ग्राम + ईन = ग्रामीण (పల్లెటూరి).

(నామవాచకములలో తద్ధిత ప్రత్యయములు చేర్చిన యెడల విశేషణములవుతాయి - ఎలాగంటే - ఆకలిగొన్నవాడు (भूख + आ = भूखा), పంజాబీ (पंजाब + ई = पंजाबी), నెలసరి (मास + एक = मासिक)

(2) विशेषणों में प्रत्यय जोडने से भाववाचक संज्ञा एवं संज्ञाओं मे प्रत्यय लगाने से नई संज्ञाएँ बनती है । जैसे - मीठा + आस = मिठास (తియ్యదనము), नरम + ई = नरमी (మెత్తదనము), सुन्दर + य = सौंदर्य (సౌందర్యము), सोन + आर = सुनार (కంసాలి).

(విశేషములకు ప్రత్యయము చేర్చిన యెడల భావవాచకనామ వాచకములు నామవాచకములకు ప్రత్యయము చేర్చిన యెడల, క్రొత్త నామవాచకము లేర్పడుతాయి. ఎలాగంటే -

తియ్యని + తనము = తియ్యదనము, మెత్తని + తనము = మెత్తదనము, సుందర్+ అయము = సౌందర్యము, కంస+అలి = కంసాలి.)

(3) सज्ञाओं, सर्वनामो और विशेषणों मे प्रत्यय जोडने पर अव्यय हो जाते हैं। जैसे - सामना + ए = सामने, आप + स = आपस, सैकड + ओ = सैकडों, लाख + ओं = लाखों, करोड + ओं = करोडो आदि।

आगे कुछ खास तद्दित प्रत्ययों के अर्थ और उदाहरण के साथ दिये गये है -

(अ) कतृवाचक - करनेवाले (చేయువాడు), बनानेवाले = (ఏర్పరచువాడు), डरनेवाले = (భయపడువారు) के अर्थों मे आनेवाले प्रत्यय - आर, इया, ई, एरा, वाला, हारा आदि।

जैसे - सुनार (కంసాలి), लोहार (కమ్మరి), आढतिया (దలాలి), भडारी (చిన్న కొట్టు లేక ఖజానా యజమాని), तेली (నూనె తీయుజాతికి సంబంధించినవాడు), मछुआ (చేపలు పట్టు బెస్తవాడు), संपेरा = (పాముల బట్టువాడు), कसेरा (కంచు పాత్రలు పోసి అమ్మువాడు), घरवाला (ఇంటివాడు), टोपीवाला (టోపీధరించిన వాడు), लकडहारा (కట్టెలు కొట్టువాడు).

(ఆ) भाववाचक प्रत्यय ये हैं - आई आया, आस, आयत, इख, ई, औती, डा, त, नी, पन, हट, क आदि।

बुराई (చెడుతనము), भलाई (మంచితనము), बुढापा (ముసలితనము), सुघडापा (అందము), मिठास (తియ్యదనము), बहुतायत (ఆధిక్యము), कालिख (నలుపు), गर्मी (వేడిమి), सर्दी (చలి), बपौती (తండ్రి వలన పొందిన ఆస్తి), दुखडा (దుఃఖము, ఇక్కట్టు), मुखडा (ముఖము), रंगत् (ఆనందము, రంగుఃపానము), संगत (పొంగత్యము), चाँदनी (వెన్నెల, నందివర్ధనము), लडकपन (చిన్నతనము), बचपन (బాల్యము), चिकनाहट (నునుపు, మృదువు), ठंडक (చలి, శీతము, నెమ్ము).

अ, इमा (इमन्), ता, त्व, य आदि भाववाचक सस्कृत प्रत्ययो के साथ इस्तेमाल करनेवाले लफज भी हिंदी मे काफी इस्तेमाल किये जा रहे है ।

(అ, ఇమా (ఇమన్), తా, త్వయ మొదలైన భావవాచక సంస్కృత ప్రత్యయములతో ఉపయోగింపబడు శబ్దాలు కూడా హిందీలో ఉపయోగించబడుచున్నాయి.) ఎలాగంటే -)

शैशव (బాల్యము), लाघव (లోపము, నేర్పరితనము), गौरव (గౌరవము, గొప్పదనము, ఆదరము), लालिमा (ఎరుపు), महिमा = (గొప్పదనము), गुरुता (గొప్పతనము, బరువు), प्रभुत्व (ప్రభుత్వము, అధికారము, యాజమాన్యము), आलस्य (సోమరితనము), माधुर्य (తియ్యదనము, సౌందర్యము) మొదలైనవి.

(ఇ) संबंध वाचक प्रत्यय ये हैं - (సంబంధమును తెలుపు ప్రత్యయములివి) - आल, जा, एरा। जैसे - ससुराल (అత్తవారిల్లు), ननिहाल (తాతగారియిల్లు), भतीजा

(సోదరుని కొడుకు), **भानजा** (సోదరి కుమారుడు), **ममेरा** (మేనమామకు జన్మించిన (బిడ్డ), **फुफेरा** (మేనత్తకు జన్మించిన (బిడ్డ).)

संस्कृत के अप्रत्ययवाचक शब्द सन्तान का भाव देते है। वे तद्धित प्रत्ययवाले शब्दों के क्रम में समझे जा सकते है। इसमे आदि स्वर की वृद्धि हो जाती हैं और शब्द के आखिर के 'ई' का 'य' और 'ऊ' का 'व' हो जाता है। जैसे - कुन्ती से कौतेय, विष्णु से वैष्णव, दनु से दानव, यदु से यादव, कश्यप से काश्यप, गगा से गागेय, सुमित्रा से सौमित्र, पृथा से पार्थ।

(సంస్కృతములోని ప్రత్యయములు లేని అప్రత్యయ శబ్దములు, సంతానము యొక్క భావాలను సూచిస్తాయి. ఈ శబ్దాలన్నీ తద్ధితాంత శబ్దాలుగానే ఏర్పడుతాయి. ఇందులో మొదట అచ్చుకు వృద్ధి జరిగి, శబ్దము చివరనున్న, 'ई' 'य' గాను, 'उ' 'व' గాను మారిపోతుంది. ఉదా॥ కుంతి నుండి కౌంతేయ, విష్ణు నుండి వైష్ణవ, దను నుండి దానవ, యదు నుండి యాదవ, కశ్యప నుండి కాశ్యప, గంగ నుండి గాంగేయ, సుమిత్ర నుండి సౌమిత్ర. పృథ నుండి పార్థ.)

(ఈ) **ऊन (लघुता** = (తక్కువ, తేలిక). **वाचक प्रत्यय ये है - आ, इया, री, टी, डी आदि। जैसे - बबुआ** (పుత్రుని ముద్దుగా పిలుచు పదము), **लुटिया** (చిన్నచెంబు), **खटिया** (చిన్న మంచము), **कोठरी** (గది, కొట్టు), **लंगोटी** (గోచి, కౌపీనము), **पगडी** (తలపాగ).

(ఉ) **पूर्णवाचक प्रत्यय - ला, रा, या, ठा, वाँ आदि। जैसे - पहला** (మొదటి), **दूसरा** (దూసరా - రెండవ), **तीसरा** (తీసరా - మూడవ), **चौथा** (చౌథా - నాల్గవ), **पाँचवाँ** (పాంచవాం - ఐదవ), **छठा** (ఛఠా - ఆరవ), **सातवाँ** (సాత్‌వాం - ఏడవ), **आठवाँ** (ఆఠ్‌వాం - ఎనిమిదవ), **नौवाँ** (నౌవాం - తొమ్మిదవ), **दसवाँ** (దసవాం - పదియువ), **इसके बाद के सभी अंकों के बाद 'वाँ' प्रत्यय ही ज्यादातर आता है।**

(పూర్తి విషయాన్ని తెలియజేయు ప్రత్యయములు, తెలుగులో శబ్దము చివర 'వ' అనుదానితోనే ఉపయోగించబడుతాయి. ఎలాగంటే - ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ, ఆరవ, ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, ఇరువదవ, ముప్పదవ, నలుబదవ, నూరవ (వందవ), వెయ్యవ, లక్షవ, కోటవ, అర్బుదమవ మొదలైనవి.)

(ఋ) सादृश्य (సాదృశ్య). वाचक प्रत्यय ये है – सा (వలె). हरा (మాదిరి) – जैसे – काला–सा (నల్లని మాదిరిగా). सुनहरा (బంగారు వన్నెగల్గిన).

(సమాన ప్రతిపత్తి గల ప్రత్యయములు ఇవి - బంగారు వన్నె గల్గిన (सुनहरा), నల్లని రంగులాగా (काला–सा)

(ఋ) गुणवाचक विशेषण – आ, इत, ईय, ईसा, ऊ, ऐला, लु, मान्, वन्त, वान, इक आदि प्रत्यय जोडने से तैयार होते है – भूखा (ఆకలిగొన్న). आनंदिक (ఆనందించిన), अनुकरणीय (అనుసరించదగిన), धनी (ధనవంతుడు), देशी (దేశమునకు సంబంధించిన), रंगीला (రసికుడైన), घरू (ఇంటికి సంబంధించిన), बाजारू (బజారునకు సంబంధించిన), विषैली (విషముగల), दयालु (దయగల), श्रीमान् (ధనికుడు, శోభాశాలి), मतिमान (బుద్ధిమంతుడు), कुलवंत (కులీనుడు, సహృదయుడు వగైరా), रूयवान (అందమైనవాడు), सामाजिक (ఈనాటి సమయమునకు సంబంధించిన), ऐतिहासिक (చారిత్రకము).

(ౠ) स्थानवाचक विशेषण – (స్థానములను తెలుపు విశేషణములు)- इया, वाल इत्यादि प्रत्यय लगाने से बनते है – (ఇయా, వాల్ మొదలైన ప్రత్యయములను చేర్చిన ఏర్పడుతాయి) - जैसे – (ఎలాగంటే) - पंजाबी (పంజాబీభాష, పంజాబు ప్రాంతమునకు సంబంధించిన), अमृतसरिया (అమృత్‌సర్‌కు సంబంధించిన), अग्रवाल (శ్రేష్ఠమైన).

इनके सिवा उर्दू के नीचे लिखे प्रत्ययों से बने लफज भी हिंदी में इस्तेमाल किये जा रहे है – गर, गार, ची, दार, नाक्, नद, वर, वान्, सार, गी, गीन। (ఇవికాక క్రింది ఉర్దూ ప్రత్యయముల ద్వారా ఏర్పడు శబ్దములు కూడా హిందీలో వాడబడుచూ వున్నాయి - ఎలాగంటే -) कलईगर (కలఈగర్ - కళాయి పెట్టువాడు), कारीगर (కారీగర్ - శిల్పకారుడు), मददगार (మదద్‌గార్ - సహాయముచేయువాడు), खजानची (ఖజాంచీ -కోశాధిపతి). मशालची (మశాల్‌చీ - దివిటీని పట్టుకొని చూపువాడు), जमींदार (జమీందార్ - భూమి యజమాని), ताल्लुकेदार (తాలూకాకు సంబంధించినవాడు, సంబంధీకుడు), दर्दनाक (జాలిపుట్టించు, కరుణతోకూడిన), खतरनाक (ఖతర్‌నాక్ -

అపాయకరమగు), **अकलमद** (అకల్మంద్ - బుద్ధిమంతుడు, చతురుడు), **फायदेमद** (ఫాయిదేమంద్ - లాభించునట్టి), **ताकतवर** (తాకత్వర్ - బలవంతుడగు), **जोरावर** (జోరావర్ - బలవంతుడగు), **गाडीवान** (గాడీవాన్ బండివాడు), **पैदावार** (పైదావార్ - పంట), **उम्मीदवार** (ఉమ్మీద్వార్ – అభ్యర్థి - Candidate), **खाकसार** (ఖాక్సార్ - దీనుడు, అణుకువగల), **सादगी** (సాదాతనము), **मर्दानगी** (మర్దానగీ – సాహసము), **जिन्दगी** (జిందగీ - జీవితము, ఆయువు), **गमगीन** (గమ్గీన్ - దుఃఖముగల, ఖిన్నుడగు).

कुछ शब्दों के अर्थ
(కొన్ని శబ్దముల కర్థములు)

सर्वनाम (సర్వనామములు)

मैं	(మైఁ)	=	నేను
हम	(హమ్)	=	మేము, మనము
तू	(తూ)	=	నీవు
तुम	(తుమ్)	=	మీరు
आप	(ఆప్)	=	తమరు
वह	(వహ్)	=	వాడు, ఆమె, అది, ఆ.
वे	(వే)	=	వారు, అవి, ఆమెలు, ఆ.
मुझे, मुझको	(ముఝే, ముఝ్కో)	=	నన్ను
हमें, हमको	(హమేఁ, హమ్కో)	=	మమ్ములను
तुझे, तुझको	(తుఝే,తుఝ్కో)	=	నిన్ను(కో) = మిమ్ములను
तुम्हे, तुमको	(తుమ్హే, తుమ్కో)	=	మిమ్ములను
उसे, उसको	(ఉసే, ఉస్కో)	=	వానిని, దానిని, ఆమెని
उनको, उन्हे	(ఉన్కో, ఉన్హే)	=	వారిని, ఆమెలను, వాటిని.
मुझसे	(ముఝ్సే)	=	నాచేత
हम से	(హమ్సే)	=	మాచేత, మనచేత
तुझ से	(తుఝ్సే)	=	నీచేత

तुमसे	(తుమ్‌సే)	=	మీచేత
उससे	(ఉస్‌సే)	=	వానిచేత, ఆమెచేత, దానిచేత
उनसे	(ఉన్‌సే)	=	వారిచేత, ఆమెలచేత, వాటిచేత
मेरे साथ	(మేరే సాథ్)	=	నాతో
हमारे साथ	(హమారే సాథ్)		మాతో
मेरेलिए	(మేరేలియే)	=	నా కొఱకు
हमारेलिए	(హమారేలియే)	=	మాకొరకు, మనకొరకు
तुझे, तुझको	(తుఝే, తుఝ్‌కో)	=	నీకు
मुझे, मुझको	(ముఝే, ముఝ్‌కో)	=	నాకు
तुमको, तुम्हें	(తుమ్‌కో, తుమ్‌హే)	=	మీకు
उनको, उन्हे	(ఉన్‌కో, ఉన్‌హే)	=	వారికి, వాటికి, ఆమెలకి
उसको, उसे	(ఉస్‌కో, ఉసే)	=	వానికి, ఆమెకి, దానికి
मेरा	(మేరా)	=	నాయొక్క
हमारा	(హమారా)	=	మాయొక్క, మనయొక్క
तेरा	(తేరా)	=	నీయొక్క
तुम्हारा	(తుమ్‌హారా)	=	మీయొక్క
आपका	(ఆప్‌కా)	=	తమయొక్క
उसका	(ఉస్‌కా)	=	వానియొక్క, ఆమెయొక్క, దానియొక్క.
उनका	(ఉన్‌కా)	=	వారియొక్క, ఆమెలయొక్క, వాటియొక్క
मैंही	(మైఁ హీ)	=	నేనే
तूही	(తూహీ)	=	నీవే
वह + ही = वही	(వహీ)	=	వాడే, ఆమే, అదే
वे + ही = वेही	(వేహీ)	=	వారే, ఆమెలే, అవే
यह	(యహ్)	=	ఇది, ఈమె, వీడు
ये	(యే)	=	ఇవి, ఈమెలు, వీరు
कौन	(కౌన్)	=	ఎవడు, ఎవతె, ఏది?
किसका	(కిస్‌కా)	=	ఎవనిది, ఏమెది, దేనిది?

2. काल (కాల్) (కాలము)

आज	(ఆజ్)	=	నేడు
कल	(కల్)	=	రేపు, నిన్న
परसों	(పర్‌సోం)	=	ఎల్లుండి, మొన్న
रात	(రాత్)	=	రాత్రి
दिन	(దిన్)	=	పగలు
सुबह	(సుబహ్)	=	ఉదయము
सबेरी	(సబేరీ)	=	తెల్లవారుఝాము
तडके	(తడ్‌కే)	=	తెల్లవారుఝాము (పెందలకడ)

3. पेड (పేడ్) (వృక్షములు)

आगस्	(ఆగస్)	=	అవిసె
छुईमुई शर्मी	(ఛుఈముఈ)	=	శర్మీ
अंजीर	(అంజీర్)	=	అత్తి
थूहर(स्नुही के पेड)	(థూహర్, స్నుహి కే పేడ్)	=	ఆకుజెముడు
महुआ	(మహుఆ)	=	ఇప్పచెట్టు
संदोले का वृक्ष	(సందోలే కా వృక్ష)	=	ఈతచెట్టు
अज्जाझारा	(అజాఝూరా)	=	ఉత్తరేను
धतूरा	(ధతూరా)	=	ఉమ్మెత్త
मसब्बर, धीकुआर	(మసబ్బర్, ధీకుఆర్)	=	కలబంద
गुमची	(గుమ్‌చీ)	=	గురిగింజ
कनेल, कनेर	(కనేలే, కనేరే)	=	గచ్చ
मेहन्दी	(మేహందీ)	=	గోరంట
बबूल	(బబూల్)	=	తుమ్మ
काचकुरी	(కాచ్‌కురీ)	=	దురదగొండి
बेलफल का वृक्ष	(బేల్‌ఫల్ కా వృక్ష)	=	మారేడు
विलायत मूँग	(విలాయత్ మూంగ్)	=	మునగ

4. भाजी (భాజీ) ఆకుకూరలు

गोखी, करम्	(గోఖీ, కరమ్)	=	కోసు, గోభీ
भाजी	(భాజీ)	=	పెరుగుతోటకూర
इम्ली का पत्ती	(ఇమ్లి కా పత్తీ)	=	పులిచింత

5. फूल (ఫూల్) పూవ్వులు

हिने का फूल	(హినే కా ఫూల్)	=	గుండెమల్లె
सूरज मुखी	(సూరజ్‌ముఖీ)	=	ప్రొద్దుతిరుగుడుపూవు
केतकी	(కేతకీ)	=	మొగలి
चमेली	(చమేలీ)	=	మల్లెపువ్వు

6. कच्चा फल (కచ్చా ఫల్) పచ్చికాయలు

गंवार की फली	(గంవార్ కీ ఫలీ)	=	గోరుచిక్కుడుకాయ
कुदुरू	(కుదురూ)	=	దొండకాయ
चिचींडा	(చిచీండా)	=	పొట్లకాయ
पेठा	(పేఠా)	=	బూడిదగుమ్మడికాయ
करौंदा	(కరోందా)	=	వాక్కాయ

7. पक्काफल (పక్కాఫల్) పండిన పండ్లు

अंजीर	(అంజీర్)	=	అత్తిపండు
सेव	(సేవ్)	=	యాపిల్‌పండు
संदोला	(సందోలా)	=	ఈతపళ్ళు
जामून्	(జామూన్)	=	నేరేడుపండు
कटहर	(కటహర్)	=	పనసపండు
पपीता	(పపీతా)	=	బొప్పాయిపండు
बेर	(బేర్)	=	రేగుపండు

8. कन्द (కంద్) గడ్డలు

रतालू	(రతాలూ)	=	పెండలపుగడ్డ
आखि अदरक	(అఖి అదరక్)	=	మామిడి అల్లము

9. अनाज (అనాజ్) ధాన్యములు

लोबिया	(లోబియా)	=	అనుములు
ज्वार	(జ్వార్)	=	కొఱ్ఱలు, జొన్నలు
बाजरा (	బాజరా)	=	సన్నజొన్నలు

10. जानवर (జానవర్) మృగములు

गिलहरी	(గిల్‌హరి)	=	ఉడుత
गुहेरा	(గుహేరా)	=	ఉడుము
गिरगिट	(గిర్‌గిట్)	=	ఊసరవెల్లి
साही शल्लकी	(సాహీశల్లకీ)	=	ఏదుపంది
अंगूर	(అంగూర్)	=	కొండముచ్చు
भचर	(భచర్)	=	కంచరగాడిద
गैंडा	(గైండా)	=	ఖడ్గమృగము
हेगा	(హేగా)	=	గంగడోలు
चीता	(చీతా)	=	చిరుతపులి
चिचिंदरा	(చిచిందరా)	=	చుంచు
गुहेरा	(గుహేరా)	=	తొండ
बाम्नी	(బామ్నీ)	=	నల్లిగండ్లపాము
कोब्रा	(కోబ్రా)	=	నాగుపాము

11. चिड़ियाँ (చిడియాఁ) పక్షులు

खंजन	(ఖంజన్)	=	కాటుకపిట్ట
मैना	(మైనా)	=	గోరువంక
जंगली कौवा	(జంగలీ కవ్వా)	=	మాలకాకి

12. कीडे (కీడె) పురుగులు

पान की बिचिया	(పాన్ కీ బిచియా)	=	ఆకుతేట
ततेय्या, बर्र	(తతేయ్యా, బర్ర్)	=	కందిరీగ
सफेदचीलर	(సఫేద్ చీలర్)	=	చీరపోతు
मिट्टी का कीडा	(మిట్టీ కా కీడా)	=	మట్టి పురుగు

13. कई तरह के पद
(కఈ తరహ్ కే పద్) అనేకవిధ పదములు

मंजिल	–	(మంజిల్) అంతస్తు
चपलता	–	(చపలతా) అరులుమరులు
फुलावी	–	(ఫులావీ) ఉబ్బరము
सहन्	–	(సహన్) ఓర్పు
गिर्वी	–	(గిర్వీ) కుదువ
पशोपेश	–	(పశోపేష్) చాదస్తము
मंजु	–	(మంజు) అందమైన
कलांत	–	(కలాంత్) అలసిన
उत्ताप्	–	(ఉత్తాప్) వేడి
पुलिन्	–	(పులిన్) ఒడ్డు
शावक	–	(శావక్) శిశువు
अर्क	–	(అర్క్) సూర్యుడు
बावला	–	(బావలా) పిచ్చివాడు

फणीन्द्र	–	(ఫణీంద్ర) శేషనాగు
शर्वरी	–	(శర్వరీ) రాత్రి
सायक्	–	(సాయక్) బాణము
अनुताप्	–	(అనుతాప్) పశ్చాత్తాపము
जोत्सना	–	(జోత్స్నా) వెన్నెల
उर्वर	–	(ఉర్వర్) సారవంతమైన
विभावरी	–	(విభావరీ) రాత్రి
सरसब्ज्	–	(సర్‌సబ్జ్) పచ్చపచ్చని
तिहीदस्त	–	(తిహీ దస్త్) వట్టి చెయ్యి
बशर	–	(బశర్) మనుష్యుడు
कुव्वत	–	(కువ్వత్) శక్తి
अजल	–	(అజల్) మరణము
रूह	–	(రూహ్) ఆత్మ
हरचंद	–	(హరచంద్) అయినప్పటికి
फसाना	–	(ఫసానా) కథ
नग्मा	–	(నగ్మా) గీతం, పాట
खुदकुशी	–	(ఖుద్‌కుషీ) ఆత్మహత్య
अगर	–	(అగర్) ఒకవేళ
वायज	–	(వాయిజ్) ధర్మోపదేశాలిచ్చువాడు
वाज	–	(వాజ్) ధర్మోపదేశము
चमन	–	(చమన్) తోట
अजुमन	–	(అంజుమన్) సభ
जरा	–	(జరా) అణువు, కణము
कुदरत	–	(కుదరత్) ప్రకృతి
नुमाइश	–	(నుమాఇష్) ప్రదర్శనము
मुनासिब	–	(మునాసిబ్) ఉచితము
खुदपरस्ती	–	(ఖుద్‌పరస్తీ) స్వార్థము
ईमान	–	(ఈమాన్) విశ్వాసము

जिल्लत – (జిల్లత్) అవమానము
मासूम् – (మాసూమ్) అమాయకుడు
सिन् – (సిన్) వయస్సు
शबाब् – (శబాబ్) యౌవనము
सदा – (సదా) శబ్దము
जहन्नुम् – (జహన్నుమ్) నరకము
दोजख – (దోజఖ్) నరకము
दास्तान – (దాస్తాన్) కథ
तारीख – (తారీఖ్) చరిత్ర
बर्क – (బర్క్) విద్యుత్తు
दीन – (దీన్) మతము
गाजर – (గాజర్) ఎర్రముల్లంగి
हौसला – (హౌసలా) అత్యాశ
इश्तिहार – (ఇశ్తిహార్) ప్రకటన
आ – (ఆ) రమ్ము
जा – (జా) వెళ్ళు
ला – (లా) తీసికొనిరమ్ము
पी – (పీ) త్రాగుము
गा – (గా) పాడుము
खा – (ఖా) తినుము
दे – (దే) ఇమ్ము
सो – (సో) నిద్రించుము
व – (వ) మరియు
वा – (వా) మరియు
अब – (అబ్) ఇప్పుడు
कब – (కబ్) ఎప్పుడు
तब – (తబ్) అప్పుడు
जब – (జబ్) ఎప్పుడైతే

यहाँ	–	(యహాఁ) ఇక్కడ
कहाँ	–	(కహాఁ) ఎక్కడ
वहाँ	–	(వహాఁ) అక్కడ
जहाँ	–	(జహాఁ) ఎక్కడైతే
जैसा	–	(జైసా) ఎట్లయితే. ఎలాగైతే
वैसा	–	(వైసా) అట్లు, అలాగు
ऐसा	–	(ఐసా) ఇలా, ఈలాగా
कैसा	–	(కైసా) ఎట్లు, ఎలాగా
जोरू	–	(జోరూ) భార్య
अंधड्	–	(అంధడ్) తుఫాను
अफई	–	(అఫఈ) త్రాచుపాము
उड्डुन	–	(ఉడున్) నల్లి
ऊखल्	–	(ఊఖల్) రోలు
खोपडा	–	(ఖోపడా) పుర్రె, కొబ్బెరచిప్ప
ढकनी	–	(ఢకనీ) మూత
तलवा	–	(తలవా) అరికాలు
तोहफा	–	(తోహఫా) పురస్కారము
पगाह	–	(పగాహ్) పశువును కట్టివేయు త్రాడు (పలువు)
हलफ	–	(హలఫ్) ఒట్టు, ప్రతిజ్ఞ
शौकत	–	(శౌకత్) అడంబరము, వైభవము
अगडाई	–	(అంగడాయీ) ఆవులింత
इकबाल	–	(ఇక్‌బాల్) సౌభాగ్యము, వీరత్వము
अहमक	–	(అహమక్) మూర్ఖుడు
कुरबानी	–	(కుర్‌బానీ) త్యాగము
गफलत	–	(గఫలత్) అజాగ్రత్త
सदाकत	–	(సదాకత్) నిజము, సాక్ష్యము
रजामंदी	–	(రజామందీ) స్వీకారము
फीलवान	–	(ఫీల్‌వాన్) మావటివాడు

बवंडर	–	(బవండర్) సుడిగాలి
तकदीर	–	(తక్‌దీర్) అదృష్టము
ढेलबॉस	–	(ఢేల్‌బాంస్) వడిసెల
छछूंदर	–	(ఛఛూందర్) చుంచు
चटसार	–	(చట్‌సార్) స్కూలు. పాఠశాల
अजायब घर	–	(అజాయబ్ ఘర్) వస్తుప్రదర్శనశాల
हकनाहक	–	(హక్‌నాహక్) అనవసరంగా
वजीरे–आजम	–	(వజీరే ఆజమ్) ప్రధానమంత్రి
रोजनामचा	–	(రోజ్‌నామచా) డైరీ
फिल हकीकत्	–	(ఫిల్ హకీకత్) నిజముగా
इतमीनान	–	(ఇత్‌మినాన్) విశ్వాసము
ठकुर सुहाती	–	(ఠకుర్ సుహాతీ) ముఖస్తుతి మాట
नफसानियत	–	(నఫ్‌సానియా) స్వార్థము
बादहवाई	–	(బాద్‌హవాఈ) అనవసరంగా
निगहबानी	–	(నిగహ్‌బానీ) కాపుదల
परवानगी	–	(పర్‌వానగీ) ఆజ్ఞ, అనుమతి
खैर	–	(ఖైర్) మంచిది.
जरूर	–	(జరూర్) తప్పక
जरूरी	–	(జరూరీ) తప్పని. అవసరమైన
जरूरत	–	(జరూరత్) ఆవశ్యకత. ప్రయోజనము.
बंटना	–	(బంటనా) పంచబడుట
बाँटना	–	(బాంట్‌నా) పంచుట
फटना	–	(ఫట్‌నా) పగులుట
फाटना	–	(ఫాట్‌నా) పగులగొట్టుట
टूटना	–	(టూట్‌నా) విరుగుట
तोडना	–	(తోడ్‌నా) విరుగగొట్టుట
जल्दी	–	(జల్దీ) తొందరగా
आहिस्ता	–	(ఆహిస్తా) మెల్లమెల్లగా

आइंदा	–	(ఆఇందా) రానున్న, కామున్న
देर	–	(దేర్) ఆలస్యము
महसूल	–	(మహసూల్) పన్ను, బాడుగ
पेशाब खाना	–	(పేశాబ్‌ఖానా) కాలుమడి, ఉచ్చదొడ్డి
बिकना	–	(బిక్‌నా) అమ్మబడుట
बेचना	–	(బేచ్‌నా) అమ్ముట
लेकिन, किंतु, मगर	–	(లేకిన్, కింతు, మగర్) కాని
रिजायत	–	(రిజాయత్) తగ్గింపు
जूते	–	(జూతే) చెప్పులజోడు
जरा	–	(జరా) కొంచెము
तंग	–	(తంగ్) ఇరుకైన
कटना	–	(కట్‌నా) తెగుట
काटना	–	(కాట్‌నా) త్రెంచుట
लगना	–	(లగ్‌నా) రాయబడుట
लगाना	–	(లగానా) రాయుట
पाखाना	–	(పాఖానా) మరుగుదొడ్డి
गरमी	–	(గర్‌మీ) వేడి
प्यास	–	(ప్యాస్) దప్పిక, దాహము
बीमारी	–	(బీమారీ) రోగము
सरदर्द	–	(సర్‌దర్ద్) తలనొప్పి
दस्त	–	(దస్త్) విరోచనము
कब्जियत	–	(కబ్జియత్) మలబద్ధకము
थाली	–	(థాలీ) పళ్ళెము
तुरंत, फौरन, झट से	–	(తురంత్, ఫౌరన్, ఝట్‌సే) వెంటనే
तड्के	–	(తడ్‌కే) సూర్యుడు ఉదయించక ముందు సమయము
नरसों	–	(నరసోం) అటుమొన్న, ఆవల ఎల్లుండి
तुरैया	–	(తురైయా) పొట్లకాయ
तूहर, अरहर	–	(తూహర్, అరహర్) కందులు

रसोई	–	(రసోఈ) వంట
बादल	–	(బాదల్) మేఘాలు
ओस	–	(ఓస్) మంచు
विज्ञान	–	(విజ్ఞాన) సైన్సు
पसंद	–	(పసంద్) ఇష్టము
चेला	–	(చేలా) శిష్యుడు
छात्र	–	(ఛాత్ర్) శిష్యుడు
चेली	–	(చేలీ) శిష్యురాలు
छात्रा	–	(ఛాత్రా) శిష్యురాలు
काफी	–	(కాఫీ) చాలినంత, చాలా
साथी	–	(సాథీ) స్నేహితుడు, స్నేహితులు
पोशाक	–	(పోశాక్) దుస్తులు, బట్టలు
नाराज	–	(నారాజ్) కోపపడిన
नाराजगी, नाराजी	–	(నారాజగీ, నారాజీ) అసంతోషము, కోపము
गुस्सा	–	(గుస్సా) కోపము
गुस्सावर	–	(గుస్సావర్) కోపి
पागलपन	–	(పాగల్‌పన్) పిచ్చి
पागल	–	(పాగల్) పిచ్చివాడు
खतरा	–	(ఖతరా) అపాయము
शौक	–	(శౌక్) సంతోషము, సరదా
चुनाव	–	(చునావ్) ఎన్నిక
डाकखाना	–	(డాక్‌ఖానా) తపాలా ఆఫీసు
डाकिया	–	(డాకియా) తపాలా బంట్రోతు
धनादेश	–	(ధనాదేశ్) మనియార్డరు
बंटना	–	(బంట్‌నా) పంచబడుట
बाँटना	–	(బాంట్‌నా) పంచుట
छापाखाना	–	(ఛాపాఖానా) అచ్చాఫీసు
स्वास्थ्य	–	(స్వాస్థ్య) ఆరోగ్యము

बाया	–	(బాయా) ఎడమ
दाया, दाहिना	–	(దాయా, దాహినా) కుడి
खेत	–	(ఖేత్) పొలము
खेती	–	(ఖేతీ) వ్యవసాయము



Simple Spoken Hindi

साधारण हिन्दी सँभाषणाएँ

సాధారణ హిందీ సంభాషణలు

ఇంతవరకూ మీరు హిందీ భాషకు సంబంధించిన వ్యాకరణం - తెలుగు అర్థసహితంగా తెలుసుకున్నారు. ఏ భాష నేర్చుకోవడానికైనా మూలాధారం ఆ భాష వ్యాకరణమే. అది తెలుసుకుని, పూర్తిగా అవగాహన చేసుకుంటే ఆ భాష మీద పట్టు దొరికినట్లే ! పట్టు దొరికిన తర్వాత దాన్ని సాధనతో కరతలామలకం చేసుకుని స్వంతం చేసుకోవడం అవసరం. అప్పుడు మనకు ఆ భాష నిర్మాణం, నడకల మీద ఆధిపత్యం వస్తుంది. ఇక ఆ భాష మన గుప్పెట్లోకి వచ్చినట్లే. అయితే భాషకు వ్యాకరణం ప్రాణమనే మాట నిజమే అయినా, ప్రాణం ఒక్కటే వుంటే సరిపోదు కదా ! అవయవాలు, అంగాలు, శరీరమూ వుండాలి కదా 'ప్రాణి' అని పిలవాలంటే. భాషకు అవయవాలు, అంగాల వంటివే ఆ భాషలో 'పదజాలం'. అది కూడా ఔపోసన పడితేనే భాష అనే ఆ ప్రాణి మనకి మచ్చిక అయినట్లు లెక్క.

క్రిందటి అధ్యాయంలో నిత్యావసరాలకు కావలసిన వివిధ రకాల 'పదజాలం' కూడా ఆ ఉద్దేశంతోనే ఇవ్వడం జరిగింది. ఈ రెండవ అధ్యాయంలోకి అడుగిడే ముందు, వ్యాకరణం, పదజాలం మీద మీకు పూర్తిపట్టు వచ్చిందని నిర్ధారించుకోండి. ఆ తర్వాతే దీనిలోకి అడుగు వేయండి.

ఆరాటం ఏ విషయంలో అయినా అనర్థదాయకమే. అవగాహనతో నిదానంగా చేసే ప్రయత్నమే చిరస్థాయి విజయాన్ని సాధించి పెడుతుంది. పనిలో వేగం అవగాహన వల్లనే పెరుగుతుంది.... ఆరాటం వల్ల కాదు.

కనుక .... నిదానంగా మొదలు పెట్టండి.

చెప్పిన దాన్ని అవగాహన చేసుకోండి.

ఒకటి అర్థమయిన తర్వాతే రెండో దానిలోకి అడుగిడండి.

ఒక్కటి గుర్తుంచుకోండి :

ఒకసారి అడుగు ముందుకు పడ్డాక వెనుదిరగకూడదు.

విష్ యూ బెస్టాఫ్ లక్ !

ఈ పుస్తకం పూర్తిచేసేసరికి 'భారత జాతీయ భాష' మీ స్వంతం కాగలదని ఆశిస్తూ......

శుభాకాంక్షలతో,

-రచయిత,

ప్రచురణకర్త

అవగాహన చేసుకోవడానికి కొన్ని ఉదాహరణలు
समझने केलिये कुछ उदाहरणा

మాట్లాడడానికి, రాయడానికి మూలం 'కాలము'. ఈ 'కాలము' గురించి పూర్తి అవగాహన వుంటే, భావవ్యక్తీకరణలో ఎలాటి పొరపాట్లూ దొర్లవు. దీని గురించి సరిగా తెలియక భాష మాట్లాడడం ప్రారంభిస్తే దానివలన అనేక అపార్థాలు, అనర్థాలు, కొన్ని సమయాలలో ప్రమాదాలు కూడా సంభవించే అవకాశం వుంది.

ఇప్పుడొక చిన్న ఉదాహరణ గమనించండి :

మీలాంటి ఒక ఔత్సాహికుడు ఇటీవలే ఓ పుస్తకం ద్వారా 'హిందీ' నేర్చుకున్నాడు. అయితే హడావిడిగా మాట్లాడాలనే ఆరాటంలో అతడు చదివింది అవగాహన చేసుకోలేదు. డానికి కారణం అతడి మేనమామ ఆర్మీలో పనిచేస్తూ, అర్జెంటు టెలిగ్రామ్ అందడాన, అదే రోజు వస్తుండడం. వచ్చే మేనమామతో 'హిందీ'లో మాట్లాడి, తనూ ఓ సాధకుడిగా పొగడ్త పొందాలని అతగాడి ఆశ. దానిలో తప్పేముంది ?

చివరికి ఆ మేనమామ రానే వచ్చేశాడు. రాగానే మేనల్లుడు ఎదురు వెళ్ళాడు. అతడిని చూడగానే అడిగాడు "ఎలా వుందిరా అమ్మమ్మకి?" అయనకి అందిన టెలిగ్రామ్ వాళ్ళమ్మకి బాగోలేదనే మరి.

మన కొత్త హిందీ పండితుడు చక్కగా చెప్పాడు :

"नानी मरी गयी ।"

"నానీ మరీ గయీ."

"అమ్మమ్మ చనిపోయింది."

అంతే. ఘొల్లుమన్నాడా సైనికుడు. తల్లి కదా మరి.

అదే సమయంలో ఆ కుర్రాడి అమ్మ వచ్చి, తమ్ముడితో అంది. "ఆ ఏడుపు ఏమిట్రా వెధవా.... త్వరగా వెళ్ళి అమ్మని చూడు. కళ్లలో ప్రాణాలు నిలుపుకుని నీ కోసమే ఎదురు చూస్తోంది. ఇంకా కొద్ది గంటల్కే... అన్నారు డాక్టర్."

మరుక్షణం ఆ కుర్రాడి చెంప పగిలిపోయింది. పాపం..... అతగాడు చెప్పాలనుకుంది -

"नानी मरेगी।"

"నానీ మరేగీ."

"అమ్మమ్మ చనిపోబోతోంది."

కాని భాషమీద పట్టు, కాలము పట్ల అవగాహన లేక దాన్ని చెప్పలేకపోయాడు.

చూశారా ! ఏమనుకుంటే ఏంజరిగిందో.

కనుక, మీరు అలాటి పొరపాట్లు చేయకండి.

కొద్దిగా ఆలస్యమైనా ఫర్వాలేదు. కాని తప్పులు దొర్లకూడదు. అది ముఖ్యం.

★ ★ ★

ఏ భాషలో అయినా మనం చెప్పేది సరిగా అర్థం కావాలంటే దాన్ని సరైన 'కాలము' లో చెప్పాల్సి వుంటుంది. అది అర్థమయింది కదా !

ఇప్పుడు 'కాలము'ను అవగాహన చేసుకునే కొన్ని ఉదాహరణలు క్రింద ఇస్తున్నాము. వాటిని అర్థం చేసుకుని, మనసులో పదిలపరచుకోండి.

जा (జా) వెళ్ళు.

పై పదాన్ని ఏ కాలంలో, ఏ పురుషలో, ఏలింగంలో ఎలా చెప్పాలో గ్రహించండి.

ఇది తెలుగువారు హిందీ నేర్చుకునే గ్రంథం కనుక ముందు తెలుగుతో ప్రారంభించి, తర్వాత హిందీలో వాక్య నిర్మాణం చూద్దాము.

వర్తమాన కాలము
वर्तमान काल

పుంలింగము
पुंलिंग

1 నేను వెళతాను.	नेनु वेलतानु ।
मैं जाता हूँ ।	మైఁ జాతా హూఁ.
2 మేము వెళతాము.	मेमु वेलतामु ।
हम जाते हैं ।	హమ్ జాతే హైఁ.
3. నేను వెళ్ళుచూ వున్నాను.	नेनु वेल्लुचू वुन्नानु ।
मैं जा रहा हूँ	మైఁ జాఁ రహా హూఁ.
4. మేము వెళ్ళుచూ వున్నాము	मेमु वेल्लुचू वुन्नामु ।
हम जा रहे हैं ।	హమ్ జా రహే హైఁ.

5. నేను వెళ్ళుతూ వుండొచ్చు.	नेनु वेल्लुतू वुडोचु ।
मैं जाता हूँगा ।	మైం జాతా హూంగా.
6. మేము వెళ్ళుతూ వుండొచ్చు.	मेमु वेलुतू वुडोचु ।
हम जाते होंगे ।	హమ్ జాతే హోంగే.
7. నీవు వెళ్ళుతున్నావు.	नीवु वेलुतुन्नावु ।
तू जाता है ।	తూ జాతా హై.
8. మీరు వెళుతున్నారు.	मीरु वेलुतुन्नारु ।
तुम जाते हो ।	తుమ్ జాతే హో
9. నీవు వెళ్ళుతూ వున్నావు.	नीवु वेल्लुतू वुन्नावु ।
तू जा रहा है ।	తుమ్ జా రహా హై.
10. మీరు వెళ్ళుతూ వున్నారు.	मीरु वेल्लुतू वुन्नारु ।
तुम जा रहे हो ।	తుమ్ జా రహే హో.
11. నీవు వెళ్ళుతూ వుండొచ్చు.	नीवु वेल्लुतू वुन्डोच्चु ।
तू जाता होगा ।	తూ జాతా హోగా.
12. మీరు వెళ్ళుతూ వుండొచ్చు.	मीरु वेल्लुतू वुन्डोच्चु ।
तुम जाते होंगे ।	తుమ్ జాతే హోంగే.
13. వాడు వెళతాడు.	वाडु वेलताडु ।
वह जाता है ।	వహ్ జాతా హై.
14. వారు వెళతారు.	वारु वेलतारु ।
वे जाते हैं ।	వే జాతే హైం.
15. వాడు వెళ్ళుచూ వున్నాడు.	वाडु वेल्लुचू वुन्नाडु ।
वह जा रहा है ।	వహ్ జా రహా హై.
16. వారు వెళ్ళుచూ వున్నారు.	वारु वेल्लुचू वुन्नारु ।
वे जा रहे हैं ।	వే జా రహే హైం.
17. వాడు వెళ్ళుచూ వుండొచ్చు.	वाडु वेल्लुचू वुन्डोच्चु ।
वह जाता होगा ।	వహ్ జాతా హోగా.
18. వారు వెళ్ళుచూ వుండొచ్చు.	वारु वेल्लुचू वुन्डोच्चु ।
वे जाते होंगे ।	వే జాతే హోంగే.

19. వీడు వెళతాడు.	वीडु वेलताडु ।
यह जाता है ।	యహ్ జాతా హై.
20. వీరు వెళతారు	वीरु वेलतारु
ये जाते है ।	యే జాతే హైం.
21. వీడు వెళ్ళుచూ వున్నాడు.	वीडु वेल्लुचू वुन्नाडु ।
यह जा रहा है ।	యహ్ జా రహా హై.
22. వీరు వెళ్ళుచూ వున్నారు.	वीरु वेल्लुचू वुन्नारु ।
ये जा रहे हैं ।	యే జా రహే హైం.
23. వీడు వెళ్ళుచూ వుండొచ్చు.	वीडु वेल्लुचू वुन्डोच्चु ।
यह जाता होगा ।	యహ్ జాతా హోగా.
24. వీరు వెళ్లుచూ వుండొచ్చు.	वीरु वेल्लुचू वुन्डोच्चु ।
ये जाते होगे ।	యే జాతే హోంగే.
25. తమరు వెళతారు.	तमरु वेलतारु ।
आप जाते हैं ।	అప్ జాతే హైం.
26. తమరు వెళ్ళుచూ వున్నారు.	तमरु वेल्लुचू वुन्नारु ।
आप जा रहे हैं ।	అప్ జా రహే హైం.
27. తమరు వెళ్ళుచూ వుండొచ్చు.	तमरु वेल्लुचू वुन्डोच्चु ।
आप जाते होगे ।	అప్ జాతే హోంగే.

స్త్రీ లింగము
स्त्रीलिंग

1. నేను వెళతాను.	नेनु वेलतानु ।
मैं जाती हूँ ।	మైం జాతీ హూం.
2. మేము వెళతాము	मेमु वेलतामु ।
हम जाती हैं ।	హమ్ జాతీ హైం.
3. నేను వెళ్ళుచూ వున్నాను.	नेनु वेल्लुचू वुन्नानु ।
मैं जा रही हूँ ।	మైం జా రహీ హూం.

4. మేము వెళ్ళుచూ వున్నాము.	मेमु वेल्लुचू वुन्नामु ।
हम जा रही हैं ।	హమ్ జా రహీ హైం.
5. నేను వెళ్లుచూ వుండొచ్చు.	नेनु वेल्लुचू वुन्डोच्चु ।
मैं जाती होगी ।	మైం జాతీ హోగీ.
6. మేము వెళ్ళుచూ వుండొచ్చు.	मेमु वेल्लुचू वुन्डोच्चु ।
हम जाती होगी ।	హమ్ జాతీ హోంగీ.
7. నీవు వెళతావు.	नीवु वेलतावु ।
तू जाती है ।	తూ జాతీ హై.
8. వారు వెళతారు.	वुरु वेलतारु ।
तुम जाती हो ।	తుమ్ జాతీ హో.
9. నీవు వెళ్ళుచూ వున్నావు.	नीवु वेल्लुचू वुन्नावु ।
तू जा रही है ।	తూ జా రహీ హై.
10. మీరు వెళ్లుచూ వున్నారు.	मीरु वेल्लुचू वुन्नारु ।
तुम जा रही हो ।	తుమ్ జా రహీ హో.
11. నీవు వెళ్ళుచూ వుండొచ్చు.	नीवु वेल्लुचू वुन्डोच्चु ।
तू जाती होगी ।	తూ జాతీ హోగీ.
12. మీరు వెళ్ళుచూ వుండొచ్చు.	मीरु वेल्लुचू वुन्डोच्चु ।
तुम जाती होगी ।	తుమ్ జాతీ హోంగీ.
13. ఆమె వెళుతుంది.	आमे वेलुतुन्दि ।
वह जाती है ।	వహ్ జాతీ హై.
14. ఆ స్త్రీలు వెళతారు.	आ स्त्रीलु वेलतारु ।
वे जाती हैं ।	వే జాతీ హైం.
15. ఆమె వెళ్ళుచూ వుంది.	आमे वेल्लुचू वुन्दी ।
वह जा रही है ।	వహ్ జా రహీ హై.
16. ఆ స్త్రీలు వెళ్ళుచూ వున్నారు.	आ स्त्रीलु वेल्लुचू वुन्नारु ।
वे जा रही है ।	వే జా రహీ హైం.
17. ఆమె వెళ్ళుచూ వుండొచ్చు.	आमे वेल्लुचू वुन्डोच्चु ।
वह जाती होगी ।	వహ్ జాతీ హోగీ.

18. ఆ స్త్రీలు వెళ్లుచూ వుండొచ్చు. आ स्त्रीलु वेल्लुचू वुन्डोच्चु ।
वे जाती होगी । వే జాతీ హోఁగీ.

19. ఈమె వెళుతుంది. ईमे वेलुतुन्दी ।
यह जाती है । యహ్ జాతీ హై.

20. ఈ స్త్రీలు వెళతారు. ई स्त्रीलु वेलतारु ।
ये जाती हैं । యే జాతీ హైఁ.

21. ఈమె వెళ్ళుచూ వుంది. ईमे वेल्लुचू वुन्दी ।
यह जा रही है । యహ్ జా రహీ హై.

22. ఈ స్త్రీలు వెళ్ళుచూ వున్నారు. ई स्त्रीलु वेल्लुचू वुन्नारु ।
ये जा रही है । యే జా రహీ హైఁ.

23. ఈమె వెళ్ళుచూ వుండొచ్చు. ईमे वेल्लुचू वुन्डोच्चु ।
यह जाती होगी । యహ్ జాతీ హోగీ.

24. ఈ స్త్రీలు వెళ్ళుచూ వుండొచ్చు. ई स्त्रीलु वेल्लुचू वुन्डोच्चु ।
ये जाती होगी । యే జాతీ హోఁగీ.

25. తమరు వెళతారు. तमरु वेलतारु ।
आप जाती हैं । ఆప్ జాతీ హైఁ.

26. తమరు వెళ్లుచూ వున్నారు. तमरु वेल्लुचू वुन्नारु ।
आप जा रही है । ఆప్ జా రహీ హైఁ.

27. తమరు వెళ్ళుచూ వుండొచ్చు. तमरु वेल्लुचू वुन्डोच्चु ।
आप जाती होगी । ఆప్ జాతీ హోఁగీ.

* * *

నపుంసక లింగము
नपुंसकलिंग

హిందీభాషలో ఈ లింగము లేనందున ప్రతిదానినీ స్త్రీ లేదా పుంలింగములలో దేనిలోనో ఒకదానిలో చెప్పడం జరుగుతుంది. తెలుగులో నపుంసకలింగ పదాలను హిందీలో ఏ లింగములో చెప్పాలన్నది కొద్దిగా అనుభవం మీద తెలుసుకోగలుగుతారు.

భూత కాలము
भूतकाल

పుంలింగము
पुंलिंग

1. నేను వెళ్ళాను.	नेनु वेल्लानु ।
मैं गया ।	మైం గయా.
2. మేము వెళ్ళాము.	मेमु वेल्लामु ।
हम गये ।	హమ్ గయే.
3. నేను వెళ్ళి వున్నాను.	नेनु वेल्लि वुन्नानु ।
मैं गया हूँ ।	మైం గయా హూం.
4. మేము వెళ్ళి వున్నాము.	मेमु वेल्लि वुन्नामु ।
हम गये हैं ।	హమ్ గయే హైం.
5. నేను వెళ్ళి వుంటిని.	नेनु वेल्लि वुनटिनि।
मैं गया था ।	మైం గయా థా.
6. మేము వెళ్ళి వుంటిమి.	मेमु वेल्लि वुनटिमी ।
हम गये थे ।	హమ్ గయే థే.
7. నేను వెళ్ళుచూ వుంటిని.	नेनु वेल्लुचू वुनटिनि।
मैं जा रहा था ।	మైం జా రహా థా.
8. మేము వెళ్ళుచూ వుంటిమి.	मेमु वेल्लुचू वुन्टिमी ।
हम जा रहे थे ।	హమ్ జా రహే థే.
9. నేను వెళ్ళి వుండొచ్చు.	नेनु वेल्लि वुन्डोच्चु ।
मैं गया होगा ।	మేం గయా హోగా.
10. మేము వెళ్ళి వుండొచ్చు.	मेमु वेल्लि वुन्डोच्चु ।
हम गये होगे ।	హమ్ గయే హోంగే.
11. నీవు వెళ్ళావు.	नीवु वेल्लावु ।
तू गया ।	తూ గయా.

12. మీరు వెళ్ళారు. | मीरु वेल्लारु ।
तुम गये । | తుమ్ గయే.

13. నీవు వెళ్ళి వున్నావు. | नीवु वेल्लि वुन्नावु ।
तू गया है । | తూ గయా హై.

14. మీరు వెళ్ళి వున్నారు. | मीरु वेल्लि वुन्नारु ।
तुम गये हो । | తుమ్ గయే హో.

15. నీవు వెళ్ళి వుంటివి. | नीवु वेल्लि वुन्टिवि ।
तू गया था । | తూ గయా థా.

16. మీరు వెళ్ళి వుండిరి. | मीरु वेल्लि वुन्डिरि ।
तुम गये थे । | తుమ్ గయే థే.

17. నీవు వెళ్ళుచూ వుంటివి. | नीवु वेल्लुचू वुन्टिवि ।
तू जा रहा था । | తూ జా రహా థా.

18. మీరు వెళ్ళుచూ వుండిరి. | मीरु वेल्लुचू वुनडिरि ।
तुम जा रहे थे । | తుమ్ జా రహే హో.

19. నీవు వెళ్ళి వుండొచ్చు. | नीवु वेललि वुन्डोच्चु ।
तू गया होगा । | తూ గయా హోగా.

20. మీరు వెళ్ళి వుండొచ్చు. | मीरु वेललि वन्डोच्चु ।
तुम गये होगे । | తుమ్ గయే హోంగే.

21. వాడు వెళ్ళాడు. | वाडु वेल्लाडु ।
वह गया । | వహ్ గయా.

22. వారు వెళ్ళారు. | वारु वेल्लारु ।
वे गये । | వే గయే.

23. వాడు వెళ్ళి వున్నాడు. | वाडु वेललि वुन्नाडु ।
वह गया है । | వహ్ గయా హై.

24. వారు వెళ్ళి వున్నారు. | वारु वेललि वुन्नारु ।
वे गये हैं । | వే గయే హైం

25. వాడు వెళ్ళి వుండెను. | वाडु वेललि वुन्डेनु ।
वह गया था । | వహ్ గయా థా.

26. వారు వెళ్ళి వుండిరి.	वारु वेल्लि वुन्डिरि ।
वे गये थे ।	వే గయే థే.
27. వాడు వెళ్ళుచూ వుండెను.	वाडु वेल्लुचू वुन्डेनु ।
वह जा रहा था ।	వహ జా రహా థా.
28. వారు వెళ్ళుచూ వుండిరి.	वारु वेल्लुचू वुन्डिरि ।
वे जा रहे थे ।	వే జా రహే థే.
29. వాడు వెళ్ళి వుండొచ్చు.	वाडु वेल्लि वन्डोच्चु ।
वह गया होगा ।	వహ గయా హోఁగే
30. వారు వెళ్ళి వుండొచ్చు.	वारु वेल्लि वुन्डोच्चु ।
वे गये होगे ।	వే గయే హోఁగే.
31. వీడు వెళ్ళాడు.	वीडु वेल्लाडु ।
यह गया ।	యహ గయా.
32. వీరు వెళ్ళారు.	वीरु वेल्लारु ।
ये गये ।	యే గయే.
33. వీడు వెళ్ళి వున్నాడు.	वीडु वेल्लि वुन्नाडु ।
यह गया है ।	యహ గయా హైఁ.
34. వీరు వెళ్ళి వున్నారు.	वीरु वेल्लि वुन्नारु ।
ये गये हैं ।	యే గయే హైఁ.
35. వీడు వెళ్ళి వుండెను.	वीडु वेल्लि वुन्डेनु ।
यह गया था ।	యహ గయా థా.
36. వీరు వెళ్ళి వుండిరి.	वीरु वेल्लि वुन्डिरि ।
ये गये थे ।	యే గయే థే.
37. వీడు వెళ్ళుచూ వుండెను.	वीडु वेल्लुचू वुन्डेनु ।
यह जा रहा था ।	యహ జా రహా థే.
38. వీరు వెళ్ళుచూ వుండిరి.	वीरु वेल्लुचू वुन्डिरि ।
ये जा रहे थे ।	యే జా రహే థే.
39. వీడు వెళ్ళి వుండొచ్చు.	वीडु वेल्लि वुन्डोच्चु ।
यह गया होगा ।	యహ గయా హోగా.

40. వీరు వెళ్ళి వుండొచ్చు. — वीरु वेललि वुन्डोच्चु ।
ये गये होगे । — యే గయే హోంగే.

41. తమరు వెళ్ళారు. — तमरु वेल्लारु ।
आप गये । — ఆప్ గయే.

42. తమరు వెళ్ళి వున్నారు. — तमरु वेललि वुन्नारु ।
आप गये है । — ఆప్ గయే హైం.

43. తమరు వెళ్ళి వుండిరి. — तमरु वेललि वुन्डिरि ।
आप गये थे । — ఆప్ గయే థే.

44. తమరు వెళ్ళుచూ వుండిరి. — तमरु वेल्लुचू वुन्डिरि ।
आप जा रहे थे । — ఆప్ జా రహే థే.

45. తమరు వెళ్ళి వుండొచ్చు. — तमरु वेललि वुन्डोच्चु ।
आप गये होगे । — ఆప్ గయే హోంగే.

స్త్రీలింగము
स्त्रीलिंग

1. నేను వెళ్ళాను. — नेनु वेल्लानु ।
मैं गयी । — మైం గయీ.

2. మేము వెళ్ళాము. — मेमु वेल्लामु ।
हम गयी । — హమ్ గయీ.

3. నేను వెళ్ళి వున్నాను. — नेनु वेललि वुन्नानु ।
मैं गयी हूँ । — మైం గయీ హూం.

4. మేము వెళ్ళి వున్నాము. — मेमु वेललि वुन्नामु ।
हम गयी हैं । — హమ్ గయీ హైం.

5. నేను వెళ్ళి వుంటిని. — नेनु वेललि वुन्टिनि ।
मैं गयी थी । — మైం గయీ థీ.

6. మేము వెళ్ళి వుంటిమి. — मेमु वेललि वुन्टिमि ।
हम गयी थी । — హమ్ గయీ థీ.

7. నేను వెళ్ళుచూ వుంటిని.	नेनु वेल्लुचू वुन्टिनि ।
मैं जा रही थी ।	మైఁ జా రహీ థీ.
8. మేము వెళ్ళుచూ వుంటిమి.	मेमु वेल्लुचू वुन्टिमि ।
हम जा रही थी ।	హమ్ జా రహీ థీ.
9. నేను వెళ్ళి వుండొచ్చు.	नेनु वेल्लि वुन्डोच्चु ।
मैं गयी हूँगी ।	మైఁ గయీ హూఁగీ.
10. మేము వెళ్ళి వుండొచ్చు.	मेमु वेल्लि वुन्डोच्चु ।
हम गयी होगी ।	హమ్ గయీ హోఁగీ.
11. నీవు వెళ్లావు.	नीवु वेल्लावु ।
तू गयी ।	తూ గయీ.
12. మీరు వెళ్ళారు.	मीरु वेल्लारु ।
तुम गयी ।	తూ గయీ.
13. నీవు వెళ్ళి వున్నావు.	नीवु वेल्लि वुन्नावु ।
तू गयी है ।	తూ గయీ హై.
14. మీరు వెళ్ళి వున్నారు.	मीरु वेल्लि वुन्नारु ।
तुम गयी हो ।	తుమ్ గయీ హో
15. నీవు వెళ్ళి వుంటివి.	नीवु वेल्लि वुन्टिवि ।
तू गयी थी ।	తూ గయీ థీ.
16. మీరు వెళ్ళి వుండిరి.	मीरु वेल्लि वुन्डिरि ।
तुम गयी थी ।	తుమ్ గయీ థీ.
17. నీవు వెళ్లుచూ వుంటివి.	नीवु वेल्लुचू वुन्टिवि ।
तू जा रही थी ।	తూ జా రహీ థీ.
18. మీరు వెళ్లుచూ వుండిరి.	मीरु वेल्लुचू वुन्डिरि ।
तुम जा रही थी ।	తుమ్ జా రహీ థీ.
19. నీవు వెళ్ళి వుండొచ్చు.	नीवु वेल्लि वुन्डोच्चु ।
तू गयी होगी ।	తూ గయీ హోఁగీ.
20. మీరు వెళ్ళి వుండొచ్చు.	मीरु वेल्लि वुन्डोच्चु ।
तुम गयी होगी ।	తుమ్ గయీ హోఁగీ.

21. ఆమె వెళ్ళింది. आमे वेल्लिन्दि ।
वह गयी । వహ్ గయీ.

22. ఆ స్త్రీలు వెళ్ళారు. आ स्त्रीलु वेल्लारु ।
वे गयी । వే గయీ.

23. ఆమె వెళ్ళి వున్నది. आमे वेल्लि वुन्नदि ।
वह गयी है । వహ్ గయీ హై.

24. ఆ స్త్రీలు వెళ్ళి వున్నారు. आ स्त्रीलु वेल्लि वुन्नारु ।
वे गयी हैं । వే గయీ హైఁ.

25. ఆమె వెళ్ళి వుండెను. आमे वेल्लि वुन्डेनु ।
वह गयी थी । వహ్ గయీ థీ.

26. ఆ స్త్రీలు వెళ్ళి వుండిరి. आ स्त्रीलु वेल्लि वुन्डिरि ।
वे गयी थी । వే గయీ థీ.

27. ఆమె వెళ్లుచూ వుండెను. आमे वेल्लुचू वुन्डेनु ।
वह जा रही थी । వహ్ జా రహీ థీ.

28. ఆ స్త్రీలు వెళ్ళుచూ వున్నారు. आ स्त्रीलु वेल्लुचू वुन्नारु ।
वे जा रही थी । వే జా రహీ థీ.

29. ఆమె వెళ్ళి వుండొచ్చు. आमे वेल्लि वुन्डोच्चु ।
वह गयी होगी । వహ్ గయీ హోగీ.

30. ఆ స్త్రీలు వెళ్ళి వుండొచ్చు. आ स्त्रीलु वेल्लि वुन्डोच्चु ।
वे गयी होगी । వే గయీ హోఁగీ.

31. ఈమె వెళ్ళింది. ईमे वेल्लिन्दि ।
यह गयी । యహ్ గయీ.

32. ఈ స్త్రీలు వెళ్ళారు. ई स्त्रीलु वेल्लारु ।
ये गयी । యే గయీ.

33. ఈమె వెళ్ళి వున్నది. ईमे वेल्लि वुन्नदि ।
यह गयी है । యహ్ గయీ హై.

34. ఈ స్త్రీలు వెళ్ళి వున్నారు. ई स्त्रीलु वेल्लि वुन्नारु ।
ये गयी है । యే గయీ హైఁ.

35.	ఈమె వెళ్ళి వుండెను.	ईमे वेलिल वुन्डेनु ।
	यह गयी थी ।	యహ్ గయీ థీ.
36.	ఈ స్త్రీలు వెళ్ళి వుండిరి.	ई स्त्रीलु वेलिल वुन्डिरि ।
	ये गयी थी ।	యే గయీ థీ.
37.	ఈమె వెళ్ళుచూ వుండెను.	ईमे वेल्लुचू वुन्डेनु ।
	यह जा रही थी ।	యహ్ జా రహీ థీ.
38.	ఈ స్త్రీలు వెళ్ళుచూ వుండిరి.	ई स्त्रीलु वेल्लुचू वुन्डिरि ।
	ये जा रही थी ।	యే జా రహీ థీ.
39.	ఈమె వెళ్ళి వుండొచ్చు.	ईमे वेलिल वुन्डोच्चु ।
	यह गयी होगी ।	యహ్ గయీ హోగీ.
40.	ఈ స్త్రీలు వెళ్ళి వుండొచ్చు.	ई स्त्रीलु वेलिल वुन्डोच्चु ।
	ये गयी होगी ।	యే గయీ హోంగీ.
41.	తమరు వెళ్ళారు.	तमरु वेल्लारु ।
	आप गयी ।	ఆప్ గయీ.
42.	తమరు వెళ్ళి వున్నారు.	तमरु वेलिल वुन्नारु ।
	आप गयी हैं ।	ఆప్ గయీ హైం.
43.	తమరు వెళ్ళి వుండిరి.	तमरु वेल्लि वुन्डिरी ।
	आप गयी थी ।	ఆప్ గయీ థీ.
44.	తమరు వెళ్ళుచూ వుండిరి.	तमरु वेल्लुचू वुन्डिरी ।
	आप जा रही थी ।	ఆప్ జా రహీ థీ.
45.	తమరు వెళ్ళి వుండొచ్చు.	तमरु वेल्लि वुन्डोच्चु ।
	आप गयी होगी ।	ఆప్ గయీ హోంగీ.

భవిష్యత్ కాలము
भविष्य काल

పుంలింగము
पुलिंग

1. నేను వెళ్ళబోతాను.	नेनु वेल्लबोतानु ।
मैं जाऊँगा ।	మైం జావూంగా.
2. మేము వెళ్ళబోతాము.	मेमु वेल्लबोतामु ।
हम जाएँगे ।	హమ్ జాయేంగే.
3. నేను వెళుతూ వుండబోతాను.	नेनु वेलुतू वुन्डबोतानु ।
मैं जा रहूँगा ।	మైం జా రహూంగా.
4. మేము వెళుతూ వుండబోతాము.	मेमु वेलुतू वुन्डबोतामु ।
हम जा रहेंगे ।	హమ్ జా రహేంగే.
5. నీవు వెళ్ళబోతావు.	नीवु वेल्लबोतावु ।
तू जाएगा ।	తూ జాయేగా.
6. మీరు వెళ్ళబోతారు.	मीरु वेल्लबोतारु ।
तुम जाओगे ।	తుమ్ జావోగే.
7. నీవు వెళుతూ వుండబోతావు.	नीवु वेलुतू वुन्डबोतावु ।
तू जा रहेगा ।	తూ జా రహేగా.
8. మీరు వెళుతూ వుండబోతారు.	मीरु वेलुतू वुन्डबोतारु ।
तुम जा रहोगे ।	తుమ్ జా రహోగే.
9. వాడు వెళ్ళబోతాడు.	वाडु वेल्लबोताडु ।
वह जाएगा ।	వహ్ జాయేగా.
10. వారు వెళ్ళబోతారు.	वारु वेल्लबोतारु ।
वे जाएँगे ।	వే జాయేంగే.
11. వాడు వెళుతూ వుండబోతాడు.	वाडु वेलुतू वुन्डबोताडु ।
वह जा रहेगा ।	వహ్ జా రహేగా.

12. వారు వెళుతూ వుండబోతారు. — वारु वेलुतू वुन्डबोतारु ।
वे जा रहेंगे । — వే జా రహేంగే.

13 వీడు వెళ్ళబోతాడు. — वीडु वेल्लबोताडु ।
यह जाएगा । — యహ్ జాయేగా.

14. వీరు వెళ్ళబోతారు. — वीरु वेल्लबोतारु ।
ये जाएँगे । — యే జాయేంగే.

15. వీడు వెళుతూ వుండబోతాడు. — वीडु वेलुतू वुन्डबोताडु ।
यह जा रहेगा । — యహ్ జా రహేగా. ।

16. వీరు వెళుతూ వుండబోతారు. — वीरु वेलुतू वुन्डबोतारु ।
ये जा रहेंगे । — వే జా రహేంగే.

17. తమరు వెళ్ళబోతారు. — तमरु वेल्लबोतारु ।
आप जाएँगे । — ఆప్ జాయేంగే.

18. తమరు వెళుతూ వుండబోతారు. — तमरु वेलुतू वुन्डबोतारु ।
आप जा रहेंगे । — ఆప్ జా రహేంగే.

స్త్రీ లింగము
स्त्री लिंग

1. నేను వెళ్ళబోతాను — नेनु वेल्लबोतानु ।
मैं जाऊँगी । — మైం జావూంగీ.

2. మేము వెళ్ళబోతాము — मेमु वेल्लबोतामु ।
हम जायेंगी । — హమ్ జాయేంగీ.

3. నేను వెళుతూ వుండబోతాను. — नेनु वेलुतू वुन्डबोतानु ।
मैं जा रहूँगी । — మైం జా రహూంగీ.

4. మేము వెళుతూ వుండబోతాము. — मेमु वेलुतू वुन्डबोतामु ।
हम जा रहेंगी । — హమ్ జా రహేంగీ.

5. నీవు వెళ్ళబోతావు. — नीवु वेल्लबोतावु ।
तू जायेगी । — తూ జాయేగీ.

6. మీరు వెళ్ళబోతారు.	मीरु वेल्लबोतारु
तुम जाओगी ।	తుమ్ జావోగీ.
7. నీవు వెళుతూ వుండబోతావు.	नीवु वेलुतू वुन्डबोतावु ।
तू जा रहेगी ।	తూ జా రహేగీ.
8. మీరు వెళుతూ వుండబోతారు.	मीरु वेलुतू वुन्डबोतारु ।
तुम जा रहोगी ।	తుమ్ జా రహోగీ.
9. ఆమె వెళ్ళబోతుంది.	आमे वेल्लबोतुन्दि ।
वह जायेगी	వహ్ జాయేగీ.
10. ఆ స్త్రీలు వెళ్ళబోతారు.	आ स्त्रीलु वेल्लबोतारु ।
वे जायेगी ।	వే జాయేఁగీ.
11. ఆమె వెళుతూ వుండబోతుంది.	आमे वेलुतू वुन्डबोतुन्दि ।
वह जा रहेगी ।	వహ్ జా రహేగీ.
12. ఆ స్త్రీలు వెళుతూ వుండబోతారు.	आ स्त्रीलु वेलुतू वुन्डबोतारु ।
वे जा रहेंगी ।	వే జా రహేఁగీ.
13. ఈమె వెళ్ళబోతుంది.	ईमे वेल्लबोतुन्दि ।
यह जायेगी ।	యహ్ జాయేగీ.
14. ఈ స్త్రీలు వెళ్ళబోతారు.	ई स्त्रीलु वेल्लबोतारु ।
ये जयेगी।	యే జాయేఁగీ.
15. ఈమె వెళుతూ వుండబోతుంది.	ईमे वेलुतू वुन्डबोतुन्दि ।
यह जा रहेगी ।	యహ్ జా రహేగీ.
16. ఈ స్త్రీలు వెళుతూ వుండబోతారు.	ई स्त्रीलु वेलुतू वुन्डबोतारु ।
ये जा रहेंगी ।	యే జా రహేఁగీ.
17. తమరు వెళ్లబోతారు.	तमरु वेल्लबोतारु ।
आप जायेंगी ।	ఆప్ జాయేఁగీ.
18. తమరు వెళుతూ వుండబోతారు.	तमरु वेलुतू वुन्डबोतारु ।
आप जा रहेंगी ।	ఆప్ జా రహేఁగీ.

'క్రియ' ఆధారంగా వివిధ కాలాలలో వివిధ పురుష, లింగ, వచనాలలో హిందీ భాషలో అర్థయుక్త వాక్య నిర్మాణం ఎలా వుంటుందో పై ఉదాహరణల ద్వారా మీరు తెలుసుకున్నారు. ఈ అంశాన్ని తెలుసుకోవడంతో వదిలేయకండి. దీన్ని మనసులోకి బాగా ఇంకించుకోండి. ఓపికగలవారు బట్టీయం పట్టినా మంచిదే.

'క్రియా పదం' जा (వెళ్ళు) ను తీసుకుని పై ఉదాహరణలు చెప్పడం జరిగింది. ఎక్కడైనా, ఎప్పుడైనా మారేది ఆ 'క్రియాపదం' మాత్రమే. మిగతా వాక్య నిర్మాణంలో ఎలాటి తేడాలూ వుండవు. స్థూలంగా హిందీ భాష వాక్య నిర్మాణ విధానం అంతే.

సూక్ష్మంగా మరికొన్ని వుదాహరణలు గమనించండి. వీటిని పై ఉదాహరణలతో పోల్చి చూసి, అవగాహన చేసుకోండి.

कर = చేయు

నేను చేస్తాను. (పుం. లిం. ఏ.)	नेनु चेस्तामु ।
मैं करता हूँ ।	మైం కర్తా హూం.
మీరు చేస్తారు. (పుం. లిం. బ.)	मीरु चेस्तारु ।
तुम करते हो ।	తుమ్ కర్తే హో.
తమరు చేస్తారు (పుం.లిం. ఏ.)	तमरु चेस्तारु ।
आप करते है ।	ఆప్ కర్తే హైం.
మేము చేస్తాము. (స్త్రీ. లిం. బ.)	मेमु चेस्तामु ।
हम करती हैं ।	హమ్ కర్తీ హైం.

डर = భయపడు

మేము భయపడబోతాము. (పుం.లిం.బ.)	मेमु भयपडबोतामु ।
हम डरेंगे ।	హమ్ డరేంగే.
ఆ స్త్రీలు భయపడతారు. (స్త్రీ. లిం. బ.)	आ स्त्रीलु भयपडतारु ।
वे डरती हैं ।	వే డర్తీ హైం.
నేను భయపడబోను. (పుం.లిం.ఏ.)	नेनु भयपडबोनु ।
मैं नही डरूँगा ।	మైం నహీం డరూంగా.

కొన్ని పదాలు - వాటితో వాక్య నిర్మాణము
कुछ पदों और उन से वाक्य निर्माण

क्यों = ఎందుకు ?

1. ఎందుకు అలా చెప్పావు ? — एन्दुकु अला चेप्पावु ?
   ऐसा कहा क्यों ? — ఐసా కహా క్యోఁ ?
2. ఎందుకు ఆమె రాలేదు ? — एन्दुकु आमे रालेदु ?
   क्यो वह नही आयी ? — క్యోఁ వహ్ నహీ ఆయీ ?
3. ఎందుకు చెయ్యాలి ? — एन्दुकु चेय्यालि ?
   क्यों करना ? — క్యోఁ కర్నా ?

क्या = ఏమిటి ?

1. విషయం ఏమిటి ? — विषयम् एमिटि ?
   क्या बात है ? — క్యా బాత్ హై ?
2. అది ఏమిటి ? — अदि एमिटि ?
   वह क्या है ? — వహ్ క్యా హై ?
3. రాముడు ఏమి చేశాడు ? — रामुडु एमि चेशाडु ?
   राम क्या किया ? — రామ్ క్యా కియా ?

कौन = ఎవరు ?

1. కృష్ణుడు ఎవరు ? — कृष्णुडु एवरु ?
   कृष्ण कौन है ? — కృష్ణ కౌన్ హై ?
2. పురుషోత్తముడు ఎవరితో పోరాడెను ? — पुरुषोत्तमुडु एवरितो पोराडेनु ?
   पुरुषोत्तम कौन से लडाया ? — పురుషోత్తమ్ కౌన్ సే లడాయా ?
3. మన ప్రధానమంత్రి ఎవరు ? — मन प्रधानमन्त्रि एवरु ?
   हमारा प्रधानी कौन है ? — హమారా ప్రధానీ కౌన్ హైఁ ?

में = లోపల

1. మేము మైదానంలో ఆడుకొనుచున్నాము.
मेमु मैदानम्लो आडुकोनुचुन्नामु ।
हम मैदान में खेलते हैं । హమ్ మైదాన్ మేఁ ఖేల్తే హైఁ
2. ఇంటిలో నాన్నగారు లేరు. इनटिलो नान्नगारु लेरु ।
घर मे पिताजी नहीं है । ఘర్ మేఁ పితాజీ నహీఁ హైఁ.
3. రఘు మద్రాసులో వుంటున్నాడు. रघु मद्रासुलो वुन्टुन्नाडु ।
रघु मद्रास में रहता है । రఘు మద్రాస్ మేఁ రహ్తా హై.

पर = మీద

1. చెట్టు మీద పక్షి ఉన్నది. चेट्टु मीद पक्षि वुन्नदि ।
चिडिया पेड पर हैं । చిడియా పేడ్ పర్ హై.
2. మంచము మీద దుప్పటి వున్నది. मन्चमु मीद दुप्पटि वुन्नदि ।
चारपाई पर दुपट्टा है । చార్పాయీ పర్ దుపట్టా హై.
3. నేలమీద ఒక పెద్దరాయి ఉన్నది.
नेल मीद ओक पेद्द राइ वुन्नदि ।
जमीन पर एक बडा पत्थर है । జమీన్ పర్ ఏక్ బడా పత్థర్ హై.

कहाँ = ఎక్కడ ?

1. భారతదేశం ఎక్కడ వున్నది ? भारतदेशम् एक्कड वुन्नदि ?
भारत कहाँ है ? భారత్ కహాఁ హై ?
2. మీరు ఎక్కడికి వెళ్తున్నారు ? मीरु एक्कडिकि वेल्तुन्नारु ?
तुम कहाँ तक जाते हो ? తుమ్ కహాఁ తక్ జాతే హో ?
3. వాడు ఎక్కడ వుంటున్నాడు ? वाडु एक्कड वुन्टुन्नाडु ?
वह कहाँ रहता है ? వహ్ కహాఁ రహ్తా హై ?

కొన్ని వాక్యాలు
कुछ वाक्य

1. రాముడు మంచి బాలుడు. रामुडु मनचि बालुडु ।
   राम एक आच्छा लडका है । రామ్ ఏక్ అచ్ఛా లడకా హై.
2. వాడు బాగా చదువుతాడు. वाडु बागा चदुवुताडु ।
   वह अच्छा पढता है । వహ్ అచ్ఛా పఢ్తా హై.
3. అందరూ వాడిని ప్రేమిస్తారు. आंदरू वाडिनि प्रेमिस्तारु ।
   सब लोग उसे प्यार करते है । సబ్ లోగ్ ఉసే ప్యార్ కర్తే హైం.
4. వాడి తండ్రి ఒక వడ్రంగి. वाडि तनड्रि ओक वड्रनगि ।
   उसका बाप एक बढई है । ఉస్కా బాప్ ఏక్ బఢయీ హై.
5. వాడి తల్లి చనిపోయింది. वाडि तल्लि चनिपोयिनदि ।
   उसकी माँ मर गयी थी । ఉస్కీ మాం మర్ గయీ థీ.
6. వాడికి ఒక చిన్న చెల్లి వుంది. वाडिकि ओक चिन्न चेल्लि वुन्दि ।
   उसको एक छोटी बहिन है । ఉస్కో ఏక్ ఛోటీ బహిన్ హై.
7. ఆ పిల్లకూడా వాడితోపాటు బడికి వెళుతుంది.
   आ पिल्लकूडा वाडितोपाटु बाडिकि वेलुतुनदि ।
   वह लडकी भी उस के साथ स्कूल जाती है ।
   వహ్ లడకీ భీ ఉస్ కే సాథ్ స్కూల్ జాతీ హై
8. ఆమె కూడా తెలివైన పిల్ల. आमे कूडा तेलिवैन पिल्ल ।
   वह भी एक अकलमंद लडकी है ।
   వహ్ భీ ఏక్ అకల్‌మంద్ లడకీ హై.
9. వాళ్ళిద్దర్నీ చూసి వాళ్ళ తండ్రి ఎంతో ఆనందిస్తాడు.
   वाल्लिद्दर्नी चूसि तनड्रि एन्तो आननदिस्ताडु ।
   उन दोनों को देख कर उनके पिता बहुत खुश होता है ।
   ఉన్ దోనోం కో దేఖ్ కర్ ఉన్‌కే బాప్ బహుత్ ఖుష్ హోతా హై.
10. అన్ని రోజులూ ఒకేరీతిగా వుండవు. अन्नि रोजुलु ओकेरीतिगा वुन्डवु।
    सब दिन एक ही तरह से नहीं चलेगें ।
    సబ్ దిన్ ఏక్ హీ తరహ్ సే నహీ చలేంగే.

11. ఒక రోజున ఆ చిన్నిపాపని పాము కరచింది.
ओक रोजुन आ चिन्नि पापनि पामु करचिंदि ।
एक दिन उस छोटी लडकी को एक साँप काट किया ।
ఏక్ దిన్ ఉస్ ఛోటీ లడకీ కో ఏక్ సాంప్ కాట్ కియా.

12. ఆ పిల్ల చనిపోయింది. आ पिल्ल चनिपोयिंदि ।
उस लडकी मर गयी थी । ఉస్ లడకీ మర్ గయీ థీ.

13. వాళ్ళ తండ్రి పిచ్చివాడు అయ్యాడు.
वाल्ल तनड्रि पिच्चिवाडु अय्याडु ।
उनके बाप पागल बन गया । ఉనకే బాప్ పాగల్ బన్ గయా.

14. రాముడి గుండె పగిలింది. रामुडि गुन्डे पगिलिनदि ।
राम को दिल टूट गया । రామ్ కో దిల్ టూట్ గయా.

15. అయినా వాడు చలించలేదు. अयिना वाडु चलिन्चलेदु ।
तो भी वह विचलित नहीं हुआ ।
తో భీ వహ్ విచలిత్ నహీ హుఆ.

16. మరింత బాధ్యతతో చదువుతోపాటు తండ్రిని కూడా చూసుకోవడం మొదలు పెట్టాడు.
मरिन्त बाध्यततो चदुवुतोपाटु तनड्रिनि कूडा चूसुकोवडम् मोदलु पेट्टाडु ।
ज्यादा बाध्यता से वह पढने के साथ बाप को भी देखने लगा।
జ్యాదా బాధ్యతా సే వహ్ పఢ్నే కే సాథ్ బాప్ కో భీ దేఖ్నే లగా.

17. పువ్వు పుట్టగానే పరిమళించడం అంటే అదే !
पुव्वु पुट्टगाने परिमलिन्चडम् अन्टे अदे ।
फूल खिलने से कुशबू आता है का आर्थ वही है ।
ఫూల్ ఖిల్నే సే కుష్బూ ఆతా హై కా అర్థ్ వహీ హై.

★ ★ ★

1. బల్లమీద ఏమి వున్నాయి ? बल्ल मीद एमि वुन्नायि ?
मेज पर क्या है ? మేజ్ పర్ క్యా హై ?

2. బల్లమీద పుస్తకాలు వున్నాయి. बल्ल मीद पुस्तकालु वुन्नायि ।
मेज पर किताब है । మేజ్ పర్ కితాబ్ హై.

3. బల్ల పక్కన కుర్చీ వుంది. बल्ल पक्कन कुर्ची वुन्दि ।
मेज के पास कुर्सी है । మేజ్ కే పాస్ కుర్సీ హై.

4. నీరు చల్లగా వుంది. नीरु चल्लगा वुन्दि ।
पानी ठडा है । పానీ ఠండా హై.

5. ఆవు పాలు ఇచ్చును. आवु पालु इच्चुनु ।
गाय दूध देती है । గాయ్ దూధ్ దేతీ హై.

నిత్య వ్యవహారంలో దొర్లే కొన్ని వాక్యాలు
नित्य व्यवहार में रहनेवाले कुछ वाक्य

1. ఈ పిల్లి నల్లగా వున్నది. ई पिल्लि नल्लगा वुन्नदि ।
यह बिल्ली काली है । యహ్ బిల్లీ కాలీ హై.

2. పెరుగు తెలుపురంగులో వుండును. पेरुगु तेलुपुरन्गुलो वुन्डुनु ।
दही का रंग सफेद है । దహీ కా రంగ్ సఫేద్ హై.

3. మైదానంలో నలుగురు బాలురు వున్నారు.
मैदानम्लो नलुगुरु बालुरु वुन्नारु ।
मैदान में चार लडके है । మైదాన్ మే చార్ లడకే హైం.

4. ప్రతిరోజూ ఇడ్లీ తినడం మంచిది.
प्रतिरोजू इड्ली तिनडम् मन्चिदि ।
हर दिन इल्डी खाना अच्छा है ।
హర్ దిన్ ఇడ్లీ ఖానా అచ్ఛా హై.

5. దుకాణంలో బియ్యం వున్నవి. दुकाणम्लो बिय्यम वुन्नवि ।
दुकान में चावल है । దుకాన్ మేం చావల్ హై.

6. నా వద్ద డబ్బులు లేవు. ना वद्द डब्बुलु लेवु ।
मेरे पास पैसे नहीं है । మేరే పాస్ పైసే నహీం హైం.

7. వీధిలో కాదు, ఇంట్లో తినాలి. वीधिलो कादु, इनटिलो तिनालि।
बाजार में नही, घर में खाना चाहिये ।
బజార్ మేం నహీ, ఘర్ మేం ఖానా చాహియే.

8. నువ్వేం చేస్తావు ? — नुव्वों चेस्तावु ?
तू क्या करता है ? — తూ క్యా కర్తా హై ?

9. పని త్వరగా పూర్తి చేయి. — पनि त्वरागा पूर्ति चेयि ।
काम जल्दी से पूरा करो । — కామ్ జల్దీ సే పూరా కరో.

10. కుర్చీలో కూర్చోండి. — कुर्चीलो कूर्चोनडि ।
कुर्सी पर बैठो । — కుర్సీ పర్ బైఠో.

11. మంచినీళ్ళు త్రాగండి. — मनचि नील्लु त्रागनडि ।
पानी पीजिये । — పానీ పీజియే.

12. ఎప్పుడూ ఆడుకోవడం మంచిది కాదు.
एप्पुडू आडुकोवडम् मनचिदि कादु ।
हमेशा खेलना अच्छा नही है ।
హమేషా ఖేల్‌నా అచ్ఛా నహీ హై.

13. తెలుగు నేర్చుకోండి. — तेलुगु नेर्चुकोनडि ।
तेलुगु सीखो । — తెలుగు సీఖో.

14. సిద్ధం చేయండి. — सिद्धम् चेयनडि ।
तैयार करो । — తైయార్ కరో.

15. కదల వద్దు. — कदल वद्दु ।
मत हिलो । — మత్ హిలో.

16. ఫలహారం తిన్నాక కాఫీ త్రాగండి. — फलहारम् तिन्नाक काफी त्रागनडि ।
नाश्ता खाने के बाद काफी पीओ ।
నాశ్తా ఖానే కే బాద్ కాఫీ పీవో.

17. నాకు డబ్బులు త్వరగా ఇవ్వండి. — नाकु डब्बुलु त्वरगा इव्वनडि ।
मुझे पैसे जल्दी दो । — ముఝే పైసే జల్దీ దో.

18. రాత్రిపూట మాత్రమే నిద్రపోండి. — रात्रिपूट मात्रमे निद्रपोनडि ।
रात में ही सो जाओ । — రాత్ మే హీ సో జావో.

19. ఉత్తరం త్వరగా వ్రాయండి. — उत्तरम त्वरगा व्रायनडि ।
खत जल्दी लिखो । — ఖత్ జల్దీ లిఖో.

20. తమరు నా మాట కూడా ఆలకించండి.
तमरु ना माट कूडा आलकिन्चन्डि ।
आप मेरी बात भी सुनिये । ఆప్ మేరీ బాత్ భీ సునియే.

21. ఇక్కడినుండి వెళ్ళి పో. इक्कडिनुन्डि वेल्लिपो ।
यहाँ से चल जा । యహాఁ సే చల్ జా.

22. వచ్చి చదువుకో वच्चि चदुवुको ।
आकर पढो । ఆకర్ పఢో.

23. ఇంటికి వెళ్ళి భోజనం చెయ్యి. इंटिकि वेल्लि भोजन चेय्यि ।
घर जाकर खाना खाओ । ఘర్ జాకర్ ఖానా ఖావో.

24. వాడిని పిలువు. वाडिनि पिलुवु ।
उसको बुलाओ । ఉసకో బులావో.

25. నీ కలం వాడికి ఇవ్వు. नी कलम वाडिकि इव्वु ।
तेरी कलम उसे दो । తేరీ కలమ్ ఉసే దో.

26. అలాటి పని తిరిగి చెయ్యొద్దు. अलाटि पनि तिरिगि चेय्योद्दु ।
ऐसा काम फिर मत करो । ఐసా కామ్ ఫిర్ మత్ కరో.

27. విచారాన్ని వదిలిపెట్టు. विचारान्नि वदिलिपेट्टु ।
उदास छोड दो । ఉదాస్ ఛోడ్ దో.

28. నక్షత్రాలు మెరుస్తాయి. नक्षत्रालु मेरुस्तायि ।
